NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, శనివారం 07-09-2024 సంపుటి : 15 సంచిక : 78, పేజీలు 12 వెల : 4/-




3 లో..

ఒక్క నెలలో 27వేల మంది టెకీలపై వేటు





3 లో..

సెబీ చీఫ్‌పై ధిక్కార స్వరం

## ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే

- ఖమ్మం జిల్లాలో కేంద్ర మంత్రుల పర్యటన
- పరిశీలించిన శివరాజ్ సింగ్ చౌహాన్, బండి సంజయ్
- వారి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల
- రైతుల నుంచి పంట నష్టం వివరాల సేకరణ
- వరద సహాయంపై అన్నదాతల నుంచి ఆరా
- వరద తీవ్రతపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ వీక్షణ

వార్త 2లో





## అధికారులు సమన్వయంతో పని చేయాలి

- సామరస్య పూర్వక వాతావరణాన్ని కొనసాగించే చర్యలు చేపట్టండి
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- అసాంఘీక శక్తులకు మంత్రి సీతక్క వార్నింగ్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారులు సమన్వయంతో, అప్రమత్తంగా వ్యవహరించి శాంతియుత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు విజయవంతమయ్యేలా చూడాలని ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సూచించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అధికారులు, డీపీఓలు, మున్సిపల్ కమిషనర్లతో శుక్రవారం సచివాలయంలో మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

వార్త 2లో



## వరద సహాయ చర్యలపై చంద్రబాబు సమీక్ష

- బుడమేరు మూడో గండి పూడ్చివేతలో ఆర్మీ సిబ్బంది
- పారిశుద్యం పనులు వేగవంతం చేయాలని పిలుపు
- నిత్యావసరాలు అందరికీ అందాలని ఆదేశం
- మెకానిక్లను, టెక్నీషియన్లను ఇతర ప్రాంతాల నుంచి రప్పించాలి
- రెండు రోజులులో మొత్తం చక్కబడాలి
- ఏ చిన్న ఫిర్యాదు వచ్చిన యాక్షన్ కఠినంగా ఉంటుంది..

విజయవాడలో ఆరవ రోజు వరద సహాయక చర్యలపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వరద ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను సీఎంకు అధికారులు వివరించారు. ఫైరింజన్లతో రోడ్లు, కాలనీలు, ఇళ్లు క్లీనింగ్ ను మరింత వేగవంతం చేయాలని చంద్రబాబు సూచించారు.

వార్త 2లో

## టిపిసిసి చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్..



హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ కొత్త పిసిసి చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు.. ఈ మేరకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె సి వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు.. ఇప్పటి వరకూ ఈ పదవిలో ఉన్న రేవంత్ ముఖ్యమంత్రి కావడం, అలాగే అతని పదవీకాలం ముగియడంతో కొత్తబాస్ ను నియమించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ తో సహ ఇతర ముఖ్య నేతలతో చర్చలు జరిపి మహేష్ కుమార్ పేరును ఖరారు చేసింది.

## కాంగ్రెస్‌లోకి చేరిన వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా

హర్యానా నీలగిరి వార్త ప్రతినిధి

హర్యానా అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ముందుగా ఊహించినట్లే స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం మధ్యాహ్నం ఆ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సమక్షంలో హస్తం పార్టీలో చేరారు. స్టార్ రెజ్లర్లకు కేసీ వేణుగోపాల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఢిల్లీలోని కాంగ్రెస్





ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పవర్ ఖేరా, హర్యానా కాంగ్రెస్ చీఫ్ ఉదయ్‌భాను పలువురు పాల్గొన్నారు.

## మరో 1,300 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు : మంత్రి రాజనర్సింహా

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

వైద్యారోగ్య శాఖలో 282 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ నియామక పత్రాలను అందించారు. అంతకుముందు కోఠి మెడికల్ కాలేజీ ప్రాంగణంలో రూ. 121కోట్ల నిధులతో నిర్మించే హాస్టల్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇప్పటికే 1,284 ల్యాబ్ టెక్నీషియన్లను నియమించడానికి నోటిఫికేషన్ వేశామని, ఏడాదిలో ఇంకో 1,300 మందిని రిక్రూట్ చేస్తామని దామోదర అన్నారు.



## జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంచి మిత్రుడిని, సన్నిహితుడిని కోల్పోయానని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. యువతను ఐక్యం చేసి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు జిట్టా అని సీఎం అన్నారు.



## సురేందర్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

వార్త 2లో


పాఠకులు, ప్రచురణకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు.



మీ
గుంటోజి విష్ణుమూర్తి
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

# ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే

**ఖమ్మం జిల్లాలో కేంద్ర మంత్రుల పర్యటన**

**పరిశీలించిన శివరాజ్ సింగ్ చౌహాన్, బండి సంజయ్**

**వారి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల**

**రైతుల నుంచి పంట నష్టం వివరాల సేకరణ**

**వరద సహాయంపై అన్నదాతల నుంచి ఆరా**

**వరద తీవ్రతపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ వీక్షణ**

ఖమ్మం : నీలగిరి వార్త ప్రతినిధి

భారీ వర్షాలు.. వరదలతో అతలాకుతలం అయిన ఖమ్మం జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల పరిస్థితిని శుక్రవారం కేంద్ర మంత్రుల బృందం పరిశీలించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజయవాడకు హెలికాప్టర్‌లో వెళ్లి అక్కడి నుంచి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి వరద నష్టంపై ఖమ్మంలో ఏరియల్ సర్వే నిర్వహించారు. మధిర, ఖమ్మంలో ఏరియల్ సర్వే ద్వారా వరద నష్టాలను పరిశీలించారు. అనంతరం పాలేరు చేరుకున్నారు.

**భారీ వర్షం.. టెంట్లు, ఫొటో ఎగ్జిబిషన్‌కు అంతరాయం**

కాగా, శుక్రవారం మధ్యాహ్నం మరోసారి భారీ వర్షం రావడంతో పాలేరు ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన టెంట్లు, ఫొటో ఎగ్జిబిషన్ కూలిపోయాయి. దీంతో అధికారులు పాలేరు నవోదయ ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు. అక్కడి వెళ్లిన కేంద్ర మంత్రులు ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.. పాలేరులో వరదల వల్ల నష్టపోయిన రైతులతో మాట్లాడారు. భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతుల నుంచి పంట నష్ట వివరాలు, అందుతున్న సాయం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.. అలాగే మంత్రులు పొంగులేటి, తుమ్మల సైతం వరద ముంపు తీవ్రతను శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వివరించారు.

**సీఎం రేవంత్‌తో భేటీ కానున్న కేంద్ర మంత్రి**

సర్వే అనంతరం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ బృందం మోతె హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ లో హైదరాబాద్‌కు బయలు దేరారు. బేగంపేటలో నుంచి నేరుగా రాష్ట్ర సచివాలయానికి చేరుకోనున్నారు. సచివాలయంలో వరద నష్టంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఉన్నతాధికారులతో సమీక్షించనున్నారు. ఇక.. వరద నష్టంపై కేంద్ర మంత్రి హోదాలో బండి సంజయ్.. సీఎం రేవంత్‌తో కలిసి తొలిసారి మీటింగ్‌లో పాల్గొననున్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

**సామరస్య పూర్వక వాతావరణాన్ని కొనసాగించే చర్యలు చేపట్టండి**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**అసాంఘీక శక్తులకు మంత్రి సీతక్క వార్నింగ్**

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారులు సమన్వయంతో, అప్రమత్తంగా వ్యవహరించి శాంతియుత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు విజయవంతమయ్యేలా చూడాలని ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సూచించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అధికారులు, డీపీఓలు, మున్సిపల్ కమిషనర్లతో శుక్రవారం సచివాలయంలో మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో వినాయక చవితి ఏర్పాట్లను సమీక్షించారు.ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. గణేష్ ఉత్సవ కమిటీలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో సమావేశాలు నిర్వహిస్తూ ఎక్కడా ఇలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో శాంతికి విఘాతం కలిగించే చర్యలను తమ ప్రభుత్వం సహించదని, ఎంతటి వారినైనా కఠినంగా శిక్షిస్తామని మంత్రి సీతక్క హెచ్చరించారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీపడబోమని స్పష్టం చేశారు. అన్ని మతాల విశ్వాసాలను గౌరవిస్తమన్న మంత్రి, అందరి హక్కులను ప్రభుత్వం కాపాడుతుందని చెప్పారు. ప్రశాంత వాతావరణం లేకపోతే జిల్లా అభివృద్ధి కుంటుపడుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. అందుకే ఇక్కడ ఏదైనా సమస్యలు తలెత్తితే దాని మూలాల్లోకి వెళ్లి తుంచేస్తామని స్పష్టం చేశారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే చట్టపరంగా కఠిన శిక్షలు విధిస్తామని హెచ్చరించారు. ఆదిలాబాద్ వంటి మారుమూల ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లకు వంద శాతం జీతాలను తమ ప్రభుత్వం పెంచినట్లు మంత్రి గుర్తు చేశారు. ఇంకా జిల్లా అభివృద్ధి కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.వినాయక చవితి నేపథ్యంలో జిల్లాలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు పలు కీలక సూచనలు చేశారు మంత్రి సీతక్క. విగ్రహాల ప్రతిష్ట నుంచి నిమజ్జనం వరకు ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డయల్ 100కి వచ్చే కాల్స్‌పై తక్షణమే స్పందించాలనీ.. వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. తప్పుడు ప్రచారం చేసే సోషల్ మీడియా మీద నిఘా పెంచాలని చెప్పారు. జైనూరు తరహాలోనే జిల్లా వ్యాప్తంగా అన్నివర్గాల మత పెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేసి పరస్పరం విశ్వాసం నెల కొల్పేలా చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. టెలి కాన్ఫరెన్స్ సందర్భంగా తమ పరిధిలో చేపట్టిన ఏర్పాట్లను, నెలకొని వున్న శాంతిభద్రతల పరిస్థితులను ఆయా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు మంత్రికి వివరించారు. మంత్రి సూచనలకు అనుగుణంగా అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేసి వినాయక చవితి వేడుకలను శాంతియుత వాతావరణంలో విజయవంతం చేస్తామని తెలిపారు.

# సురేందర్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

హైదరాబాద్ :నీలగిరి వార్త ప్రతినిధి

రైతు సురేందర్ రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, రైతు కుటుంబనికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి డిమాండ్ చేశారు. రుణ మాఫీ కాలేదని ఆవేదన చెంది మేడ్చల్ జిల్లా వ్యవసాయ కార్యాలయంలో నేడు ఉదయం ఆత్మహత్య చేసుకున్న రైతు సురేందర్ రెడ్డి మృతదేహానికి సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్‌లో మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. రుణమాఫీ కాలేదన్న కారణంతో రైతు సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. పంట పండించే రైతన్న ప్రాణం కోల్పోయి గాంధీ హాస్పిటల్ మార్చురీలో ఉండటం మనస్సును కలిచివేసిందన్నారు. రైతన్నలారా.. రుణమాఫీ కాలేదనే కారణంతో దయచేసి ఆత్మహత్యలు చేసుకోకండి.

# వరద సహాయ చర్యలపై చంద్రబాబు సమీక్ష

**బుడమేరు మూడో గండి పూడ్చివేతలో ఆర్మీ సిబ్బంది**

**పారిశుద్యం పనులు వేగవంతం చేయాలని పిలుపు**

**నిత్యావసరాలు అందరికీ అందాలని ఆదేశం**

**మెకానిక్లను, టెక్నీషియన్లను ఇతర ప్రాంతాల నుంచి రప్పించాలి**

**రెండు రోజులులలో మొత్తం చక్కబడాలి**

**ఏ చిన్న ఫిర్యాదు వచ్చిన యాక్షన్ కఠికంగా ఉంటుంది..**

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

విజయవాడలో ఆరవ రోజు వరద సహాయక చర్యలపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వరద ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను సీఎంకు అధికారులు వివరించారు. ఫైరింజన్లతో రోడ్లు, కాలనీలు, ఇళ్లు క్లీనింగ్ ను మరింత వేగవంతం చేయాలని చంద్రబాబు సూచించారు. బుడమేరుకు పడిన గండ్లు పూడ్చివేత పనుల ప్రోగ్రెస్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే, బుడమేరు వాగుకు గండ్లుపూడ్చి వేత కార్యక్రమంలో రంగంలోకి దిగిన భారత ఆర్మీకి చెందిన ఇంజనీరింగ్ టాస్క్ ఫోర్స్ విభాగం.. యద్ద ప్రాతిపదికన పనులు చేపట్టి.. ఇప్పటికే రెండు గండ్లు పూడ్చినట్లు సీఎం కు అధికారులు తెలిపారు.

**మూడో గండి పూడ్చివేతలో ఆర్మీ**

ఇక, అత్యంత క్లిష్టంగా ఉన్న మూడో గండి పూడ్చివేత పనులను ఆర్మీ అధికారుల సహకారంతో వేగంగా చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబా బుకు అధికారులు తెలిపారు. అన్ని విభాగాల సమన్వయంతో మూడో గండి పూడ్చివేత పనులు త్వరగా పూర్తి చేయలన్నారు. కరెంట్ సరఫరా, టెలిఫోన్ సిగ్నల్స్ పునరుద్ధరణ, ట్యాంకర్లతో తాగునీటి సరఫరా వివరాలు తెలుసుకున్నారు.

**అందరికీ నిత్యావసరాలు అందాలి..**

నిత్యావసరాతో కూడిన ఆరు వస్తువుల పంపిణీపైనా కూడా ఆయన సమీక్ష చేశారు. ఇప్పటికే ప్యాకింగ్ పూర్తి చేసి బాధితులకు అందిస్తున్నట్లు అధికార యంత్రాంగం వెల్లడించింది. వాహనాలు, ఇళ్లల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి టెక్నీషియన్ల ను పిలిపించాలని సీఎం సూచించారు. అవసరం అయితే కొంత పారితోషికం ఇచ్చి అయినా మెకానిక్లను, టెక్నీషియన్లను ఇతర ప్రాంతాల నుంచి తీసుకురావాలని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# భారతీయులను ఏకం చేసిన వినాయక చవితి

## బాగంగాధర్ తిలక్ స్ఫూర్తితో ఏటా ఉత్సవాలు

హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి

స్వాతంత్రోద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకుని వచ్చేందుకు వినాయక నవరాత్రలను బాగా ఉపయోగించు కున్నారు. ప్రజలను భక్తిభావంతో ఏకం చేసి బ్రిటిషర్లకు వ్యతిరేకంగా నడిపించారు. ఇందులో భాగంగా ఇంటికే పరిమితమైన గణపతి పూజను నవరాత్రులుగా మలిచిన ఘనత లోకమాన్య బాలగంగాధర తిలక్ సొంతం. బ్రిటిష్ ప్రభుత్వ నిర్బంధాన్ని ధిక్కరించేందుకు, దైవభక్తికి దేశభక్తిని జోడించిన అపురూప సందర్భం గణపతి నవరాత్రులు. వలస పాలనలో వివక్షకు లోనవుతున్న భారతీయ సంస్కృతి, సంప్రదా యాలను పునరుద్ధరించేందుకు తొమ్మిది రోజుల వేడుక ఒక ప్రత్యేక సందర్భం. జాతీయోద్యమంలో భాగంగా మహారాష్ట్ర పుణెలో 1893లో లోకమాన్య తిలక్ గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు పిలుపునిచ్చారు. ఆ స్ఫూర్తి భాగ్యనగరానికీ వ్యాప్తి చెందింది. ఆనాటి నుంచి ఇప్పటి వరకు గణపతి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. దేశభక్తి, స్వాతంత్య కాంక్షను సామాన్యుల్లో రగిలించేందుకు, గమ్యం తెలియని బాటసారి లా అయోమయంలో ఉన్న యువతను ఒక సామాజిక లక్ష్యం దిశగా నడిపించేందుకు, 127 ఏళ్ల క్రితం మహారాష్ట్రలోని పుణె కేంద్రంగా సర్వ జనైక్య గణేశ్ ఉత్సవాలకు లోకమాన్య బాలగంగాధర తిలక్ పిలుపునిచ్చారు. గణపతి నవరాత్రులను సామాజిక వేదికలుగా మలిచారు. ఆ జాతియోద్యమ స్ఫూర్తి దేశవ్యాప్తంగా వ్యాపించింది. స్వరాజ్యం నా జన్మహక్కు అని నినదించిన తిలక్ పిలుపుతో కొందరు భాగ్యనగరవాసులు ముందుకొచ్చారు. నగరంలో స్థిరపడిన కొందరు మహారాష్ట్రీయులు సామూహిక వినాయక పూజకు నాంది పలికారు. దాదాపు 125 ఏళ్ల క్రితం అలా హైదరాబాద్‌లోని గణపతి ఉత్సవాల శోభ ప్రారంభమయ్యింది. భాగ్యనగరంలో గణేశ్ ఉత్సవాలు తొలిసారిగా పాతబస్తీలోని శాలిబండ



ప్రాంతంలో ప్రారంభమయ్యాయి. కొందరు మరాఠాలు 1895లో గణేశ్ ఉత్సవాలను సామూహికంగా నిర్వహించడం ప్రారంభించారని చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది. 1895, మార్చి 27న శాలిబండలో ఉగాది పర్వదినం రోజున భారత గుణవర్ధక్ సంస్థను స్థాపించారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న మహారాష్ట్రీయులైన బాలచంద్ర దీక్షిత్, వక్రతుండ దీక్షిత్, నారాయణరావు పిల్‌ఖానె, లక్ష్మణరావు సదావర్తె, దాదాచారి కాలె తదితర మిత్ర బృందం సారథ్యంలో మరికొందరి స్థానిక కాయస్తులు, వ్యాపారవేత్తల సహకారంతో ఆ మరాఠా సంస్థను నెలకొల్పారు. అప్పటి నుంచి కులమతాలకతీతంగా అందరూ కలిసి గణపతి మండపాలను నెలకొల్పడం, తద్వారా రాజకీయ చర్చలు, స్వాతంత్య స్ఫూర్తిని యువతలో ప్రేరేపించే సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే క్రతువుకు శ్రీకారం జరిగింది. ఆ సంస్థ పాలకవర్గ సభ్యులు నేటికీ గణేశ్ నవరాత్రి వేడుకలను కొనసాగిస్తున్నారు. అప్పట్లో చెరువుల్లోని నల్లమట్టినే వినాయక ప్రతిమల తయారీకి వాడేవారు. చవితినాడు మట్టిగణపయ్యను ప్రతిష్ఠించి, తొమ్మిది రోజుల పాటు పూజ కార్యక్రమాలు నిర్వహించేవారు. సాయంత్రం వేళల్లో 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు జానపద నృత్యాలు, గీతాలాపన, భక్తి కీర్తనలు, భజన, పారాయణం, పద్య, ఇతిహాస నాటకాలు, సంగీత కచేరీ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు, ధనిక, పేద తేడా లేకుండా అందరూ ఆ కార్యక్రమాలు చూసేందుకు పెద్ద ఎత్తున మండపాల వైపు తరలి వచ్చేవారు. ఆ పూజా కార్యక్రమాలు, కళా ప్రదర్శనలే దేశ సమైక్యతకు స్ఫూర్తిగా నిలిచేది. అలాంటి పరిస్థితులలోనూ నిజాం ప్రభుత్వం సమ్మతించేలా గణపతి నవరాత్రులు నగరంలో జరగడం విశేషం. ప్రారంభంలో శాలిబండ నుంచి నగరంలో మరికొన్ని ప్రాంతాలకు గణేశ్ ఉత్సవాలు విస్తృతమయ్యాయి. తొమ్మిది రోజుల పాటూ రోజూ సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు చూసేందుకు కుటుంబంతో సహా వెళ్లేవాళ్లం. రెండు కళ్లు చాలవు అన్నంతగా సంబరాలు జరిగేవి. పదో రోజు తెల్లవారుజామున పిల్లలు, పెద్దలు అంతా కలిసి మట్టి గణపతిని ఊరేగింపుగా తీసుకెళ్లి మూసీలో నిమజ్జనం చేసేవాళ్లు. అలా మొదలైన ప్రస్థానం ఇప్పుడు ఊరూవాడా విస్తరించింది. ఛత్రపతి శివాజీ పరిపాలనా సమయంలోనే మరాఠా రాజ్యంలో వినాయక ఉత్సవాలు ప్రారంభం అయ్యాయని కొందరు చరిత్రకారులు అంటారు. వినాయకుడిని పీష్వాలు తమ కులదేవుడిగా ఆరాధిస్తారు. కనుక 17వ శతాబ్దంలో శివాజీ చేతుల మీదుగా గణపతి నవరాత్రులు ప్రారంభమయ్యాయని కొందరి అభిప్రాయం. ఆయన స్ఫూర్తి కొనసాగింపుగా లోకమాన్య తిలక్ శివాజీ ఉత్సవాలు, గణేశ్ ఉత్సవాలను ప్రారంభించారని చారిత్రక అధ్యయనకారులు చెబుతారు. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. హైదరాబాద్‌లోని కొన్ని వినాయక మండపాలలో లంబోదరుడి లడ్డూ ప్రసాదాన్ని కొందరు ముస్లిం, క్రిష్టియన్లూ వేలంపాట ద్వారా దక్కించుకోవడం అందుకు తార్కాణం. అంతేకాదు, చార్మినార్ తదితర ప్రాంతాలలో గణపతి శోభాయాత్ర సమయంలో కొందరు ముస్లింలు ఎదురెళ్లి భక్తులకు మంచినీరు అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన సందర్భాలెన్నో ఉన్నాయి. అలా నగరంలో వినాయకచవితి జోష్ నెలకొంది. రోడ్ల నిండుగా విగ్రహాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఆ తరవాతే లడ్డూ వేలాలు మొదలయ్యాయి. బాలాపూర్, ఖైరతాబాద్ ప్రసిదిద్ధికెక్కాయి.

# చవితి పండగలోనూ పర్యావరణ పరమార్థం

## మట్టి వినాయక పూజలో శాస్త్రీయత

వరంగల్, నీలగిరి వార్త ప్రతినిధి

మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువులోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మంనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్లీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది.ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. వినాయక మండపాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలి. పెద్ద పెద్ద మండపాల వద్ద భారీ పరిమాణం కలిగిన ఆడియో సిస్టమ్‌లను పెట్టి శబ్ద కాలుష్యం కలిగించకుండా చూడాలి. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణానాన్ని దెబ్బతీయవద్దని సూచిస్తున్నారు.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# మణిపూర్ మళ్లీ ఉద్రిక్తం

నివురు గప్పిన నిప్పులా ఉన్న మణిపూర్ మళ్లీ రాజుకుంది. ఎప్పుడు ఎక్కడ ఏం జరుగుతుందో తెలియని భయాందోళనలు ఆ రాష్ట్ర ప్రజలను వెన్నాడుతున్నాయి. ఆది, సోమవారాల్లో కొన్ని గ్రామాలపై డ్రోన్లతో దాడులు జరగటంతో మళ్లీ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కుకీ, మెయితీ తెగల పోటాపోటీ ప్రదర్శనలు, తమ తమ డిమాండ్ల పునరుద్ఘాటన మళ్లీ తెర మీదికి వచ్చి, పరిస్థితిని ఉద్రిక్తభరితం చేస్తున్నాయి.డబుల్ ఇంజను ప్రభుత్వాలు ఉంటే రాష్ట్రాన్ని అభివృద్ధితో ఆకాశానికి చేరుస్తామని డాంబికాలు పలికే బిజెపి %°% మణిపూర్‌లో 2022 నుంచీ ఏలుబడిలో ఉంది. అప్పుడూ ఇప్పుడూ కూడా కేంద్రంలో మోడీ నాయకత్వంలోని ఎన్డీఎనే అధికారంలో ఉంది. కానీ, ఈ డబుల్ ఇంజను



పాలకులు మణిపూర్‌కి ఏ మేలూ చేయకపోగా, తెగల మధ్య ఉన్న విబేధాలను విద్వేష విధ్వంస స్థాయికి తీసుకెళ్లారు. కొండల్లో నివాసం ఉంటూ అభివృద్ధికి దూరంగా ఉన్న కుకీల ప్రయోజనాలకు భంగం కలిగించే విధానాలకు, నినాదాలకు కాషాయ పార్టీ బహిరంగంగానే కొమ్ము కాచింది. రాష్ట్రం మొత్తానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించాల్సిన బీరేన్ సింగ్ మెయితీల ప్రతినిధిగానే అనేక సందర్భాల్లోనూ వ్యాఖ్యానించి, కుకీల్లో అభద్రతను పెంచాడు. మెయితీలకు గిరిజన గుర్తింపు ఇవ్వొద్దన్న డిమాండుతో ప్రదర్శనలు జరిపిన కుకీలపై రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించింది. సరిగ్గా 16 నెలల క్రితం కుకీ గ్రామాలపైనా, కుకీ తెగ మహిళల పైనా అల్లరిమూకలు సభ్యసమాజం తలదించుకునేంత అమానవీయంగా హత్యలకు, అత్యాచారాలకు, మూకుమ్మడి దాడులకు, దహనాలకు పాల్పడినా, బిజెపి ప్రభుత్వం పట్టించుకోలేదు. బాధిత మహిళలు, పురుషులూ పోలీసుల శరణు కోరినా రక్షణ దొరకలేదు. ముష్కర మూకల దాడులూ, దౌర్జన్యాలను రాష్ట్ర ప్రభుత్వం తనకు తానుగా నివారించే ప్రయత్నం చేయలేదు.

ముఖ్యమంత్రి బీరేన్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వమూ ఒక పక్షానికి అనుకూలంగా వ్యవహరించారన్న విమర్శలు అప్పట్లోనే పెద్దఎత్తున వచ్చాయి. ఈ అనుమానాలను బలపరుస్తూ, ఇటీవల ముఖ్యమంత్రి సంభాషణల ఆడియో టేపులు వెలుగు చూసి, కలకలం సృష్టించాయి. మెయితీయులకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకోబోతున్నట్టు వార్తలు వెలువడి, కుకీల్లో ఆందోళన పెరగటానికి కారణమయ్యాయి. ప్రపంచమంతా దిగ్భ్రాంతి చెందిన అమానవీయ సంఘటనలు మణిపూర్‌లో జరిగినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ తగిన విధంగా స్పందించలేదు. దేశంలోని వివిధ ప్రాంతాల్లోనూ, వివిధ దేశాల్లోనూ విస్తృతంగా పర్యటించే ప్రధాని మోడీ ఇంతవరకూ మణిపూర్‌ని సందర్శించలేదు. బాధితులను పరామర్శించలేదు. ప్రతిపక్షాలు పెద్దపెట్టున పార్లమెంటులో నినదించినా, నిరసన వ్యక్తం చేసినా మణిపూర్ పరిస్థితులను మెరుగుపర్చటానికి నిర్దిష్ట కార్యాచరణకు పూనుకోలేదు. గతేడాది మే నాటి దమనకాండ కారణంగా సర్వం కోల్పోయిన వేలాదిమంది ఇప్పటికీ సహాయక శిబిరాల్లోనే తలదాచుకుంటున్నారు. చాలామంది రాష్ట్రాన్ని విడిచిపెట్టి, ఎక్కడెక్కడికో వెళ్లిపోయారు. విద్వేష మూకల దాడుల కారణంగా చదువులను సగంలోనే వదిలేసి, పారిపోయిన యూనివర్సిటీ విద్యార్థులు తిరిగి చేరలేదు. అల్లర్లలో ఆచూకీ లేకుండా పోయిన అనేకమంది గురించి వారి కుటుంబ సభ్యులకు ఇంతవరకూ ఏ సమాచారమూ లేదు. "మా బిడ్డ ప్రాణాలతో లేదని మాకు తెలుసు. కనీసం ఆ విషయాన్ని నిర్ధారించండి. సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు జరుపుకునే అవకాశం కల్పించండి." అని ఉమన్ అనే ఓ తండ్రి ఇప్పటికీ అధికారుల చుట్టూ తిరుగుతుండడం పాలకుల నిర్పూచీతనానికి ఒక నిదర్శనం.

## ఒక్క నెలలో 27వేల మంది టెకీలపై వేటు

### ఏడాదిలో 1.36 లక్షల మందికి ఉద్వాసన

### ఐటి ఉద్యోగుల్లో గుబులు

న్యూఢిల్లీ :

టెక్ రంగంలో కొత్త ఉద్యోగాల సృష్టి ఏమో కానీ.. ఉన్న ఉద్యోగులకు అసలు భద్రత లేకుండా పోయింది. గడిచిన ఒక్క



ఆగస్టు నెలలోనే ప్రపంచ వ్యాప్తంగా 27వేల మంది ఐటి ఉద్యోగులు రోడ్డున పడ్డారు. కృత్రిమ మేధా (ఎఐ)పై దృష్టి కేంద్రీకరించడం సహా వ్యయాలను తగ్గించుకోవాలనే లక్ష్యంతో అనేక టెక్ కంపెనీలు తమ ఉద్యోగులపై వేటు వేశాయి. ఒక్క నెలలోనే సుమారు 40 కంపెనీలు 27 వేల మంది సిబ్బందిని తొలగించాయి. ఇందులో ఇంటెల్, ఐబిఎం, సిస్కో వంటి దిగ్గజ సంస్థలు సహా పలు స్టార్టప్ కంపెనీలూ ఉన్నాయి. మరికొన్ని కంపెనీలు ఉద్యోగులపై వేటు వేసే పనిలో ఉన్నాయి.కరోనా తర్వాత అనేక కంపెనీలు భారీగా ఉద్వాసనలు చేపట్టాయి. మళ్లీ ఈ ఏడాది ప్రారంభంలో తొలగింపులకు పాల్పడ్డాయి. అమెజాన్, ట్విట్టర్, మెటా, మైక్రోసాఫ్ట్, గూగుల్ తదితర ఎన్నో దిగ్గజ కంపెనీలు ఉద్యోగుల్ని తొలగించాయి. భారత్‌కు చెందిన ప్రముఖ ఐటి సంస్థలూ ఉద్యోగుల సంఖ్యను భారీగా తగ్గించుకున్నాయి. తాజాగా గడిచిన నెలలో మళ్ళీ ఉద్వాసనలకు పాల్పడటం ఈ రంగంలోని వారిని తీవ్రంగా కలిచివేస్తోంది. ఈ ఏడాది ఇప్పటి వరకూ దాదాపు 422 కంపెనీలు సుమారుగా 1,36,000 కంటే ఎక్కువ మందికే ఉద్వాసన పలికాయని అంచనా.

## పన్ను ఎగవేతను నిరోధించడంపై దృష్టి : మంత్రి సీతారామన్

చెన్నయ్ : వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) ఆదాయం పెంచడానికి తీసుకోవాల్సిన అంశాలపై దృష్టి పెడుతున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. చెన్నయ్ లో గురువారం రెవెన్యూ బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. ఆదాయ కల్పనను పెంచుకోవాలంటే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్ను ఎగవేతను ఎలా నిరోధించాలి, ఈ సమస్యను ఎలా పరిష్కరించాలనే దానిపై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. పన్ను హేతుబద్ధీకరణ, పన్ను ఆదాయం పెంపు, సరళీకరణ తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యాలని మంత్రి పేర్కొన్నారు.

# బ్రెజిల్‌లో ఎక్స్ సేవలపై నిషేధం

బ్రెజిల్ :

సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్ బిలియనీర్ యజమాని ఎలాన్‌మస్క్ దేశంలోని చట్టపరమైన తమ ప్రతినిధిని పేర్కొనడానికి నిరాకరించడంతో బ్రెజిల్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి అలెగ్జాండర్ డి మోరేస్ శుక్రవారం బ్రెజిల్‌లో ఎలోన్ మస్క్ నిర్వహించే ఎక్స్ ని సస్పెండ్ చేయాలని ఆదేశించారు. సందేశాలు కనిపిస్తున్నాయి.

### యాపిల్, గూగుల్‌కు 5 రోజుల గడువు

మరోవైపు టెక్ దిగ్గజాలైన యాపిల్, గూగుల్‌కు న్యాయమూర్తి మోరాసే ఐదు రోజుల గడువు విధించారు. ఈలోపే వాటి



దీంతో బ్రెజిల్‌లో ఎక్స్ సేవలను పూర్తిగా నిలిపివేస్తూ అక్కడి టెలికాం శాఖ చర్యలు తీసుకుంది. ఆ దేశ సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఆదేశాల మేరకు టెలికామ్ విభాగం ఈ చర్యలు తీసుకొన్నట్లు ఓ ఆంగ్ల వార్తా సంస్థ తెలిపింది. దీంతో ఇక్కడి ప్రజలకు ఎక్స్‌లోకి లాగిన్ అవడం సాధ్యం కావడం లేదు. బ్రౌజర్‌ను రీలోడ్ చేసి లాగిన్ అవ్వండి అంటూ పదేపదే ఆండ్రాయిడ్, ఐవోఎస్ అప్లికేషన్ల నుంచి ఎక్స్‌ను తొలగించాలని సూచించారు. అంతేకాదు వీపీఎన్ సాయంతో వ్యక్తులు లేదా వ్యాపారసంస్థలు ఎక్స్‌లో లాగిన్ అయితే 5,000 డాలర్ల ఫైన్ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎక్స్ బ్రెజిల్‌లో న్యాయ ప్రతినిధిని ఏర్పాటు చేసేవరకు ఈ నిషేధం కొనసాగుతుందని కోర్టు ఆదేశాల్లో పేర్కొంది.

## ఫిన్‌టెక్ రంగానికి మద్దతు : ప్రధాని మోడీ వెల్లడి

ముంబయి :

ఫిన్‌టెక్ రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఏంజిల్ ట్యాక్స్‌ను రద్దు ద్వారా గత పదేళ్లలో ఈ రంగం 31 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించిందని వెల్లడించారు. శుక్రవారం ముంబయిలో ఏర్పాటు చేసిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2024' కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ.. ప్రజలకు ఆర్థిక సేవలను చేరువ చేయటంలో ఫిన్‌టెక్ రంగం కీలకపాత్ర పోషించిందన్నారు. ఫిన్‌టెక్ సంస్థలతో ఆర్థిక సేవల విషయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు మధ్యనున్న అంతరాన్ని తగ్గించిందన్నారు. ఆర్థిక వ్యవస్థలో అందరినీ భాగస్వాములను చేయడంలో డిజిటల్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు.




NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# సెబీ చీఫ్‌పై ధిక్కార స్వరం

### మాధబి రాజీనామా చేయాల్సిందే

### ప్రధాన కార్యాలయం ముందు ఉద్యోగులు తీవ్ర నిరసన

ముంబయి : అదానీ విదేశీ పెట్టుబడి సంస్థలతో అంటకాగుతున్నారనే తీవ్ర ఆరోపణలతో సతమతమవుతోన్న సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరి బచ్‌కు.. తాజాగా సొంత ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. మాధబి రాజీనామాను డిమాండ్ చేస్తూ 200 పైగా ఉద్యోగులు నిరసనకు దిగారు. సెబీలో విధి నిర్వహణ పరిస్థితులపై ఆమెపై ఉద్యోగులు ఆర్థిక శాఖకు చేసిన ఫిర్యాదుపై సెబీ ఖండిస్తూ ప్రకటన చేసిన మరుసటి రోజే ఉద్యోగుల నుంచి మరింత ధిక్కారస్వరం రావడం విశేషం. గురువారం ముంబయిలోని సెబీ ప్రధాన కార్యాలయం ముందు దాదాపు రెండు గంటల పాటు నిరసన కొనసాగింది. నిరసన తర్వాత ఉద్యోగులు తిరిగి విధుల్లోకి వెళ్లారు. మాధబి నాయకత్వంలో పని సంస్కృతి పూర్తిగా దెబ్బతిందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఇటీవల ఆర్థిక మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. సమావేశాల్లో అరవడం, తిట్టడం, బహిరంగంగా అవమానించడం ఆనవాయితీగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ సభ్యులపై అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అవాస్తవ లక్ష్యాలను విధించడంతో తమ మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఉద్యోగులు ఆర్థిక శాఖకు రాసిన లేఖలో పేర్కొన్నారు. సెబీలో దాదాపు 1,000 మంది గ్రేడ్ ఎ మరియు అంతకంటే ఎక్కువ (అసిస్టెంట్ మేనేజర్ మరియు అంతకంటే ఎక్కువ) అధికారులు ఉన్నారు. వారిలో సగం మంది అంటే దాదాపు 500 మంది ఆగస్టు 5న ఆర్థిక మంత్రిత్వ శాఖకు పంపిన లేఖపై సంతకం చేశారు.కాగా.. తమ ఫిర్యాదుపై ఉన్నతస్థాయి అధికారులు చేస్తున్న వక్రీకరణకు వ్యతిరేకంగా, తమ ఐఖ్యతను ప్రదర్శించడమే లక్ష్యంగా ఈ నిరసన చేపట్టినట్లు ఉద్యోగులు స్పష్టం చేశారు. సెబీ ఉద్యోగులపై అసత్యాలు ప్రచారం చేస్తూ విడుదల చేసిన పత్రికా ప్రకటనను ఉపసంహరించుకోవాలని.. సెబీ చైర్‌పర్సన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. సెబీ చరిత్రలోనే ఈ తరహాలో తమ బాస్‌పై అధికారులు లేఖ రాయడం తొలిసారి కాగా.. పైగా ప్రధాన కార్యాలయం ముందు నిరసనకు దిగడంతో పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.



# వ్యాపారస్తులకు సిద్ది వినాయకుడు

## ముంబైలో ప్రత్యేక ఆలయం ప్రసిద్ధం

**ముంబై,**



వినయాక చవితికి గణపతని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధానంగా వ్యాపారవర్గాలు మంగళవారం గణపతికిప్రత్యేక పూజలు చేస్తారు. మహారాష్ట్రలో ఇది మరీ ఎక్కువ. ముంబైలో సిద్ది వినాయకుడికి మంగళవారం ప్రత్యేక పూజలు చేస్తారు. ఎంతో భక్తిగా నమస్కరిస్తూ పూజించే బంగారుకొండ ఆయన. ఈ స్వామి నామాలను గురించి, రూప విశేషాలను గురించి గణేశ ఉత్తరతాపిన్యుపనిషత్తు, బ్రహ్మవైవర్తపురాణం గణపతి ఖండం, గణేశపురాణంలాంటి పురాణాలు, ఉపనిషత్తులు చక్కగా వివరించి చెబుతున్నాయి. నిత్యస్థితసత్యుడు కనుకనే గణేశుడు తొలి పూజలందుకుంటున్నాడు. ఆ స్వామిని కీర్తించటానికి ఎన్నెన్నో నామాలున్నాయి. అయితే వాటిలో ప్రధానంగా ఎనిమిది నామాలు కనిపిస్తున్నాయి. గణేశుడు, ఏకదంతుడు, హేరంబుడు, విఘ్ననాయకుడు, లంబోదరుడు, శూర్పకర్ణుడు, గజవక్త్రుడు, గుహాగ్రజుడు అనేవి ఆ ఎనిమిది నామాలు. విఘ్నాలను ఖండించేవాడు లేదా నశింపచేసేవాడు అనే అర్థంలో విఘ్ననాయక నామం కనిపిస్తుంది. విఘ్ననాయకుడి గొప్పతనాన్ని గుర్తించిన విష్ణువు, శివుడు ఆయనకు వివిధ మృష్టాన్నాలను నైవేద్యంగా ఇచ్చారు. వాటిని స్వీకరించిన ఆ గణపతి ఉదరం ఎంతో పెద్దదిగా అయింది. ఆ సమయంలో లంబోదరుడు అనే పేరు వచ్చింది. విశ్వాన్నంతటినీ తన కడుపులో దాచుకొన్న కారణంగా కూడా లంబోదరుడు అనే పేరు స్థిరపడింది. గణపతికి ఉండే చేటలంత చెవులు భక్తులు మనస్సులలోనూ, జీవితాలలోనూ ఉండే సకల విఘ్నాలను చెరిగేస్తాయనే అర్థంలో ఈ పేరు స్థిరపడింది. గజశిరస్సుతో ఉంటాడు కనుక గజవక్త్రుడు, గజాననుడు అనే పేర్లొచ్చాయి. ఆయనను పూజిస్తే సకల విఘ్నాలు తొలగిపోతాయన్నది నమ్మిక. అందుకే ఆయనను కొలుస్తుంటారు.

# ప్రకృతితో మమేకం వినాయక పూజ

## మట్టి వినాయక పూజల వెనక ఆంతర్యం ఇదే

**నిజామాబాద్,**

వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు.. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి.

# ఐదు రోజుల్లో పదిలక్షల మందికి ఆహారం

## అక్షయపాత్ర అధ్యక్షుడు వంశీదాస్ ప్రభు వెల్లడి

**అమరావతి,**

గత ఐదు రోజులుగా సుమారు 10 లక్షల మంది వరద బాధితులకు ఆహారం అందించామని అక్షయపాత్ర విజయవాడ, గుంటూరు ప్రెసిడెంట్ వంశీదాస ప్రభు చెప్పారు. దివీస్ ల్యాబ్, ప్రభుత్వ సహకారంతో రికార్డు స్థాయిలో బాధితులకు ఆహారాన్ని అందించామన్నారు. ప్రభుత్వం ఎప్పుడు, ఎంత అడిగినా అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వంశీదాస చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతోనే ఇంత మందికి అందించగలిగామన్నారు. తాము ఎంత ఆహారం వండినా .. దానిని బాధితుల వద్దకు చేర్చడం గొప్ప విషయమన్నారు. అక్షయపాత్ర చరిత్రలో 10లక్షల మందికి ఆహారం అందించడం రికార్డు అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని రోజులు చేయమంటే అన్ని రోజులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# జలదిగ్బంధనంలో వనదుర్గా ఆలయం

**మెదక్,**

మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గమాత ఆలయం ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నది. భారీ వర్షాలకు వరద పోటెత్తడంతో సింగూరు ప్రాజెక్టు రెండు గేట్లను అధికారులు ఎత్తివేశారు. దీంతో ఏడుపాయల వనదుర్గ ప్రాజెక్టు పొంగుతున్నది. వరద ఉధృతికి ఆలయంలోకి నీరు చేరింది. గత ఆరు రోజులుగా ఆలయం నీట మునిగే ఉన్నది. ఈనేపథ్యంలో రాజగోపురంలో ఉత్సవ విగ్రహం ఏర్పాటు చేసిన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వరద ఉధృతి తగ్గిన తర్వాత అమ్మవారి దర్శనం కల్పిస్తామని ఆలయ ఈవో వెల్లడించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి భారీగా వరద వస్తుండటంతో మంజీరా నదిలోకి చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు సూచించారు. వనదుర్గ ప్రాజెక్టువైపు ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. కాగా, ఎగువ నుంచి సింగూరు ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ప్రాజెక్టుకు ప్రస్తుతం 28,181 క్యూసెక్కుల వరద వస్తుండగా 15,114 క్యూసెక్కులు దిగువకు వెళ్తున్నది. సింగూరు పూర్తిస్థాయి నీటినిల్వ 29.91 టీఎంసీలు. ఇప్పుడు 28.939 టీఎంసీలు నిల్వ ఉన్నది. జలవిద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి కొనసాగుతున్నది.

# చట్టం అగ్రవర్ణాలకు చుట్టమా..?

### యాచవరంలో "మూస సిద్ధాంతాలు" అమలవుతున్నాయా..?

### అగ్రవర్ణాల ఆధిపత్య పోరులో ఆత్మహత్యకు దారితీస్తున్న దళితులు..

### దళితుల పై దాడులు..ప్రేక్షక ప్రదర్శనలు అధికారులు..

### ఆగని టీడీపీ వైసీపీ వర్గాల మధ్య ఫ్లెక్సీల రచ్చ...

### ఫ్లెక్సీల వివాదం..రోడ్డు పై హంగామా చేసిన కార్యకర్తలు..

### ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి : పులుగుజ్జు సురేష్

### అక్రమ కేసులతో దళితుల పై వేధింపులు తగదు : కొత్తపల్లి విజయ్ కుమార్

**ప్రకాశంజిల్లా బ్యూరో : నీలగిరి వార్త**






ఆంధ్రప్రదేశ్ లో అధికార టీడీపీ,ప్రతిపక్ష వైసీపీ శ్రేణుల మధ్య ఘర్షణలు తారా స్థాయికి చేరుతున్నాయి. చిన్న చిన్న గొడవలే చివరకు చిలికి చిలికి గాలివానగా మారుతున్నాయి. ఇక పోలీసులు సర్ది చెప్పినా ఇరు వర్గాలు వినని పరిస్థితి నెలకొంటుంది. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా తయారైంది పరిస్థితి..ఏపీలో ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ఘర్షణలు ఆగటం లేదు. ఒకరి మీద ఒకరు దాడులకు పాల్పడటం ఏపీలో సర్వ సాధారంగా మారింది. వివరాల్లోకెళ్తే ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం యాచారం గ్రామ దళిత వాడలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కందుల రామలింగయ్య కుమారుడు రమేష్ ఈనెల రెండవ తేదీన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సొంతంగా ఫ్రేమ్ చేయించుకొని దాన్ని పై ఫ్లెక్సీ వేసి గ్రామంలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తదుపరి టిడిపి నేతలు కళ్ళు నిప్పులు కక్కాయి. దీంతో అదును కోసం ఎదురుచూస్తున్న తెదేపా తమ్ముళ్లకు జనసేన సైనికులు తోడు కావడంతో అగ్గికి అజ్యాం పోయడాన్నికీ రంగం సిద్ధం చేశారు. మరుసటి రోజే అనగా మూడవ తేదీ వైకాపా ఫ్లెక్సీలు తొలగించి అదే ఫ్రేములు దొంగిలించడంతోన్నే ఆగకుండా ఏకంగా అదే ఫ్లెక్సీ ఫ్రేమ్ పై తెదేపా జనసేన పార్టీ నేతల ఫోటోలతో కందుల రామలింగయ్య ఇంటి వద్దనే పెట్టి మరి రగడకు కాలు దువారు. తెదేపా జనసేన నేతలు కొందరు చేసిన తల బిరుసు పనికి ఆగ్రహానికి లోనైన రామలింగయ్య(దళిత మాదిగబిడ్డ)తానే స్వయంగా వెళ్లి ప్రత్యర్థుల పైప్రశ్నల వర్షం కురిపించారు. ఇందుకు ప్రత్యర్థులు(అగ్రవర్ణాల వారు) రామలింగయ్యమాదిగ పై దాడులకు తెగబడ్డారు. అంతటితో ఆక్కుండా నీ ఇష్టం వచ్చిన అధికారులకు చెప్పుకో..మమ్మల్ని ఎవరు ఏం పీకలేరు ఎందుకంటే మాది అధికార పార్టీ(తెదేపా, జనసేన)అంటూ బెదిరింపులకు గురి చేశారు. వెనక్కు తిరిగి అగ్రవర్ణాల వారే తప్పుడు ఫిర్యాదుతో పోలీస్ స్టేషన్లో అధికారుల పైదళితులని బెదిరించాలంటూ ఒత్తిడి తీసుచుకొచ్చారు స్థానిక ఎమ్మెల్యే చొరవతో.. పోలీస్ అధికారులు వెంటనే స్పందించి దళితులని స్టేషన్ పిలిపించి, ఇరు వర్గాల వారిని మందలించి తిరిగి ఇంటికి పంపించడం జరిగింది. ఇంతటితో ఆక్కుండా ఇంకా అగ్రవర్ణాల నేతలు ఈనెల (సెప్టెంబర్)నాలుగో తేదీన కూడా రామలింగయ్య అతని కుమారుడు రమేష్ ద్విచక్ర వాహనం పై గ్రామంలోని వాళ్ల పొలం వద్దకు వెళుతుండగా, వారిద్దరినీ అగ్రవర్ణాల నేతలు అడ్డగించి దళితులు మీరు మా ఇళ్ళ మీదగా వెళ్లేది ఏంది..?ఈ క్షణం నుంచి.. మా ఇళ్ళ ముందున్న రోడ్లపైనడవడానికి వీలు లేదంటూ హుకుం జారీ చేశారు. గ్రామస్తుల అందరి మధ్య అగ్రవర్ణాల వారు చేసినటువంటి అవమానానికి ఆత్మ అభిమానం కోల్పోవడంతో రామలింగయ్య తన పొలంలోనే పురుగు మందు తాగి ఆత్మహత్య ప్రయత్నానికి ఒడిగట్టారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిగా మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా తక్షణమే స్పందించిన వైద్య సిబ్బంది మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నారు. గ్రామంలో కొందరు అగ్రవర్ణాల వారు తెదేపా అధికారంలోకి రావడంతోనే దళితుల పై వారి యొక్క ఆత్మగౌరవాల పై నిత్యం దాడులు చేస్తుంటే.. గ్రామస్థాయిలోని పంచాయతీ కార్యదర్శి గాని, గ్రామ తలారి గాని,గ్రామ విఆర్ఓ గాని, మండలం మెజిస్ట్రేట్ గాని,పోలీసు సిబ్బంది గాని ఆవగింజంతైన స్పందన లేకపోగా మాకేమి తెలవదు..మాకేం సంబంధం అంటూ కాకి పలుకులు పలుకుతూ పరిపాలన యంత్రాంగాన్ని సిగ్గుపడేలా.. నిమ్మకు నీరెత్తినట్లుగా..వీళ్ళ నటన ప్రదర్శన వీక్షిస్తూ గ్రామ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అసలు రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వచ్చిన రెండు మూడు నెలలు కూడా జరగక మునుపే ఇప్పటికే వైకాపా దళిత కుటుంబాల పైశారీరక,ఆర్థికపరమైన దాడులకు పాల్పడుతుంటే బాధితులే..అన్నలుగా మారి..మళ్లీ దళాలలో నూతన ఉత్తేజానికి నాంది పలకడానికి ఈ యొక్క తెదేపా,జనసేన అగ్రవర్ణాల నేతల అడుగులకు మడుగులోత్తే కొందరు అధికారుల విధి నిర్వహణ లోపమే నిలువెత్తు నిదర్శనంగా భావించవచ్చు అంటూ సామాజిక మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి చట్టం ఎవరికి చుట్టం కాదు అని నిరూపించాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నిరూపించుకోవాల్సిన బాధ్యత ఏర్పడింది. యాచవరం గ్రామం లోని దళిత బాధితుల దుస్థితి చూస్తుంటే ఇట్టే అర్థం అయిపోతుంది. దళితుల పై అగ్రవర్ణాల వారు మూకుమ్మడి దాడులను తీవ్రంగా ఖండిస్తూ, దళితులకు న్యాయం జరిగేంత వరకు పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా సభ్యులు అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయంటూ, దాడులకు పాల్పడిన అగ్రవర్ణాల నేతల పై తక్షణమే సంబంధిత అధికారులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేయాల్సిందిగా పీపుల్స్ యాక్షన్ ఫోరం వ్యవస్థాపకులు పులుగుజ్జు సురేష్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన విహెచ్

### బాధితులకు అండగా ఉంటామని హామీ

### నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో విహెచ్ పర్యటన

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 6:**

మాజీ పార్లమెంటు సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి హనుమంతురావు శుక్రవారం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి మున్నేటి పరీవాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ముంపునకు గురైన వరద బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలేరు, ఖమ్మం, మధిర నియోజక వర్గంలో ఆయన కలియ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో వరద తాకిడికి కొట్టుకుపోయిన యాకుబ్ సైదాభి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సాయాన్ని త్వరగా అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సంధర్భంగా వి హనుమంతు రావ్ మాట్లాడుతూ.... అనుకోని ఉపద్రవం వల్ల ఖమ్మం జిల్లా అంతా అతలాకుతలం అయిందని ముంపు ప్రాంతాలలో పర్యటిస్తుంటే తాను ఎంతో చలించి పోయాయనని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు ఎవరూ అధైర్య పడొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా ఉంటుంది అని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ముగ్గురు మంత్రులు నిద్రాహారాలు మాని ముంపు ప్రాంతా వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి వేరే పర్యటనలో ఉండి కూడా ఖమ్మం జిల్లా సమాచారం అందగానే హుటాహుటిన ఖమ్మం కు బయల్దేరి వచ్చి అధికారులతో వరదలపై సమీక్ష నిర్వహించారని తెలియజేశారు. ప్రభుత్వం ముందు చూపుతో ఉండబట్టే అంత పెద్ద మొత్తంలో వరదలు వచ్చినా ప్రజలను కాపాడగలిగారని తెలిపారు. ప్రభుత్వానికి సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులకు, ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలకు సెరవేసిన మీడియా మిత్రులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గత ముఖ్యమంత్రికి ఖమ్మం జిల్లా పర్యటన అంటేనే జ్వరం వచ్చేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య మంత్రి మాత్రం పదవి చేపట్టిన అనతికాలంలోనే రెండు మూడు సార్లు ఖమ్మం పర్యటించి సమీక్ష లు నిర్వహించారని తెలియజేశారు. స్వతహాగా ముఖ్యమంత్రే ముంపు ప్రాంతాలలో పర్యటించి బాధితుల కష్టాలను చేశారని వారి సమస్యలకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. బాధితులు ఎవరూ అధైర్య పడకుండా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్ని విధాల అండగా ఉంటుంది అని అన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముంపు బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ప్రకృతి ప్రకోపం మూలన పాలేరు, ఖమ్మం, మధిర మున్నేరు పరిసర ప్రాంతాల ప్రజలు నిరాశ్రయుల్యారని కాంగ్రెస్ పార్టీ వారికి అన్ని విధాల అండగా ఉంటుంది అని అన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా సమీక్షలు నిర్వహిస్తున్నారని ఎప్పటికప్పుడు ఖమ్మం పరిస్తులను తెలుసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అలుపెరగక శ్రమిస్తున్నారని 600 కోట్ల రూపాయలతో మున్నేరుకు కరకట్ట కట్టడానికి హ్యూహాలు రచిస్తున్నారని తెలిపారు. నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పాలేరు నియోజక వర్గంలో పెద్దతండ, నాయుడు పేట, సారథి నగర్, బొక్కల గడ్డ, మోతే నగర్, ప్రకాష్ నగర్, ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులతో పాటు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ముంపు భాదితులకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం

07-09-2024

05



# పెద్దదోర్నాల్లో ఫ్రైడే కార్యక్రమం





నీలగిరి వార్తపెద్ద దోర్నాల.

పెద్ద దోర్నాల మండలం చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్, ఎం. యజ్ఞక్.ఆధ్వర్యంలోపెద్ద దోర్నాల లోని అపార్ట్మెంట్ పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల లార్వా అభివృద్ధి చెందకుండా నివారణ కోసం ఆయిల్ బాల్స్,ఏ బెట్టుఆయిల్ ను పిచ్చి గారి చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్, ఎం. యగ్నిక్ మాట్లాడుతూ ఇటీవల కూర్చున్న వర్షాల మార్పు వలన అంటూ వ్యాధులు జరిగే అవకాశంఉన్నందున. కావున ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలువాడాలన్నారు.ప్రతి ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని జ్వరమునచో ప్రభుత్వాలకు కేంద్రమునకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకుని, డాక్టర్ సలహాల మేరకు మందులు వాడాలని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్.పి. సూర్య కుమారి., సబ్ యూనిట్ ఆఫీసర్ సి.హెచ్.రమేష్ బాబు.,ఇస్రాయిల్. ఎం.ఎల్.హెచ్.పిఎన్ సౌజన్య,హెల్త్ అసిస్టెంట్ ఏ. భరత్ భూషణ్.,ఏఎన్ఎం.కే. నాగలక్ష్మి.ఆశ కార్యకర్తలువై రాణి,బాలనాగమ్మ,రానెమ్మ, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నేత్రదాన వక్షోత్సవాలు అవగాహన





నీలగిరి వార్తపెద్ద దోర్నాల.

పెద్ద దోర్నాల మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు జాతీయ నేత్రదాన వక్షోత్సవాలు అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి నాగమహేశ్వరి మాట్లాడుతూ నేత్రదానంకర్నియ దానం చేయటం ద్వారా ఇద్దరికీ కంటిచూపు ప్రసాదించవచ్చు.ఎవరైనా నేత్రదానం చేయవచ్చు. అదృష్టవశాత్తు పోగొట్టుకున్న కంటి చూపును చికిత్స ద్వారా తిరిగి పొందవచ్చును.అనితెలియజేశారు.అలాగే డాక్టర్ వైద్య సంజీవ్ మాట్లాడుతూ మనిషి మరణించిన 6 గంటల్లోపు నేత్రాలను తీయవలసి ఉంటుంది అని అన్నారు. మీ దగ్గరి బంధువులను నేత్రదానం చేసేటట్లు ఒప్పించండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో 50ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వి నాగమహేశ్వరిగారు. డాక్టర్ టి వైద్య సంజీవ్ గారు.డాక్టర్ లావణ్య గారు. డాక్టర్ కళా సంధ్య . ఆప్తమాలిక్ అసిస్టెంట్ కవిత హెడ్ నర్సు ఎలిజబెత్ గారు ఆరోగ్య మిత్రులు. మందగిరి చంద్రశేఖర్ సంగటి మణికుమార్ స్టాపు నర్సులు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



నీలగిరి వార్తపెద్ద దోర్నాల.

దోర్నాల మండలంలోని పెద్ద బొమ్మలాపురం గ్రామపంచాయతీ పరిధిలోని బోడే నాయక్ తండా, బ్రహ్మంగారి గుడి కాలనీ, తూర్పు బొమ్మలాపురం చెంచుగూడెం, గండి వీరయ్య చెంచు కాలనీ గూడెం ల నందు పీఎం జన్మన్ కార్యక్రమంనకు మండల నోడల్ ఆఫీసర్ అయినటువంటి దోర్నాల మండల పరిషత్ అధికారి ఎం నాసర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా అయినటువంటి డిటిడబ్ల్యుఓ జగన్నాధ రావు మాట్లాడుతూ పీఎం జన్మన్ లో భాగంగా గిరిజనులకు 11 రకాలు అయినటువంటి అందరికీ పక్కా ఇల్లులు, ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి, గ్రామ గ్రామానికి రహదారులు, ప్రతి ఇంటికి విద్యుత్తు, అందరికీ విద్య నాణ్యమైన విద్య, నైపుణ్య వికాశాం, అందరికీ ఆరోగ్యం, అందరికీ పౌష్టిక ఆహారం, జీవనోపాదులను మెరుగుపరచటం, ప్రచార సాధన సౌకర్యాలు కల్పించటం మొదలగు వంటి వాటి గురించి చెంచులకు తెలియజేయడం జరిగినది. అదేవిధంగ డి ఎల్ డి ఓ సాయి కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి 11 రకాలను అందించే మౌలిక సదుపాయాల అన్నింటిని మండలంలోని చెంచుగూడెంలోని చెంచులకు అందరికీ అందే విధంగా చేస్తానని చెంచు ప్రజలకి తెలియజేయడం జరిగినది. అదేవిధంగా గండి వీరయ్య చెంచుగూడెంలోని నీటి సమస్య మరియు అంగన్వాడి నందు గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందట్లేదని వారి దృష్టికి రావడంతో ఈ సమస్యను రేపు ఆర్డబ్ల్యూస్ ఏఈ మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్తో మాట్లాడి పరిష్కరిస్తానని ఎంపీడీవో నాసర్ రెడ్డి చెంచులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎంజిఎన్ఆర్ఇఎస్ సాంకేతిక సహాయకులు షేక్ లాల అహ్మద్ పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి గారు వెలుగు కోఆర్డినేటర్ కొండే పోగు మోహన్ గారు ఆర్ ఓ ఎఫ్ ఆర్ కోఆర్డినేటర్ భూమని మంతయ్య గారు, జూనియర్ సాంకేతి సహాయకులు యు బాల గురవయ్య మరియు సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగినది.



# 68వ భారతీయ జీవిత బీమా వార్షిక వారోత్సవాల ముగింపు కార్యక్రమం

**వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు**

**ఏజెంట్లకు బ్రాంచ్ సిబ్బందికి తంబోలాపోటీలు**

**ముఖ్య అతిథులను సన్మానించిన ఎస్ బి ఎం**

**ఎల్ఐసి పట్ల మరింత ప్రచారం నిర్వహించాలి**

**ఎల్ఐసి లాంటి సంస్థ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి**

**ప్రైవేటు సంస్థలు వాళ్ల వ్యక్తిగత ప్రయోజనాల కోసమే**

**పాలసీ క్లైమ్లలో ప్రపంచంలోనే ఎల్ఐసి అగ్ర గ్రామీణ**

**సంస్థ ద్వారానే తనకు గుర్తింపు వచ్చిందన్న రిటైర్డ్ డివో లాలు**

**ఘనంగా ముగిసిన వారోత్సవాలు**

**ఆల్ ఇండియాలోనే దేవరకొండ బ్రాంచ్ మొదటి స్థానంలో నిలపాలి ఏజెంట్లను కోరిన సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్**









దేవరకొండ నీలగిరి వార్త

ప్రపంచంలోనే అత్యధికంగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ పాలసీలను అందించిన అతిపెద్ద సంస్థ ఎల్ఐసి అని దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ అన్నారు. 68వ భారతీయ జీవిత బీమా వార్షిక వాస్తవాలు వారోత్సవాల ముగింపు కార్యక్రమం బ్రాంచ్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా బ్రాంచ్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించామని మొదటి రోజు మున్సిపల్ చైర్మన్ ను ఆహ్వానించామని రెండవ రోజు మూడవ రోజు కార్యాలయ సిబ్బందికి తంబాలో ఆటలు నిర్వహించామని నాలుగవ రోజు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించామని 5వ రోజు ఏజెంట్లకు తంబోలో ఆటలు ఆరవ రోజు ముగింపు కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ డివో లాలూ నాయక్ మాట్లాడుతూ ఎల్ఐసి లాంటి సంస్థలు తనకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని తాను ఇంత స్థాయిలో ఉండడానికి ఎల్ఐసి కారణమని తెలిపారు 630 ఏజెంట్లతో ఎల్ఐసి జైదీప్యమానంగా వెలుగుతుందని తెలిపారు దేశ అభివృద్ధి ప్రగతిలో ఎల్ఐసి పాలసీదారుల పాత్ర ఉందని అందుకు ప్రతి ఒక్కరం గర్వపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రతిరోజు ఏజెంట్లు రీఛార్జ్ కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి బీమా ఊరికే రాదని శ్రమించి ప్రజలతో మంచి సత్సంబంధాలు కొనసాగించాలని తెలిపారు సంస్థను ప్రేమించాలని సంస్థ పట్ల పూర్తి విశ్వాసాన్ని చూపించాలని తెలిపారు. ఈ సందర్భంగా లియాపీ నాయకులు మాట్లాడుతూ గురుపూజోత్సవ కార్యక్రమాన్ని సైతం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బ్రాంచ్ లో జరిపారని గతమెన్నడు ఈ విధంగా కార్యక్రమాలను నిర్వహించలేదని తమలో పూర్తి చైతన్యాన్ని తీసుకువచ్చిన మేనేజర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథికి ఘన సన్మానం చేసి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ అధికారులు డివోలు ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘం నూతన ప్రమాణ స్వీకారం

**నూతన కమిటీ సభ్యులతో భవిష్యత్తు కార్య చరణ ప్రకటిస్తాం**

**బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణమే దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం ముఖ్య ఉద్దేశం**

**దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ బ్రాహ్మణ సంఘానికి కృషి చేయాలి**

**బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం**

**సమిష్టి నిర్ణయాలతోబ్రాహ్మణ సంఘం ముందుకెళ్తుంది**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం ప్రమాణ స్వీకారం శుక్రవారం కోదండ రామాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షు లు తోపాటు పి ఎస్ టి లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి ,నియోజకవర్గ కన్వీనర్ కుర్మేటి వంశీకృష్ణ శర్మ, నియోజకవర్గ అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ శర్మ లు మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘ భవనానికి లక్ష రూపాయలు మంజూరు అయినాయని దేవరకొండ ఎమ్మెల్యే సహకరించి నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. వినాయక చవితి పండగ తర్వాత దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి భవన నిర్మాణం కోసం చర్చించనున్నట్లు భవిష్యత్తులో చేపట్టబోయే పరిచయ వేదికలు నిర్వహిస్తామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా కమిటీ సభ్యులతో చర్చించి సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి బ్రాహ్మణునికి చేయూత అందించాలని బ్రాహ్మణులకు మంజూరు చేయాలని బ్రాహ్మణ కుటుంబాల పిల్లలకు గురుకులాలలో ప్రత్యేక హోదాలో సీట్లు ఇవ్వాలని తీర్మానాలు చేశారు. అనంతరం నియోజకవర్గ సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి శర్మ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం సమన్వయకర్త వైద్య లక్ష్మణమతి గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి శర్మ నియోజకవర్గ కుర్మేటిరవి ప్రసాద్ శర్మ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీకాంత్ శర్మ ,కార్యదర్శి గాదె కిషోర్ శర్మ, కోశాధికారి కుర్మేటిరవి ప్రసాద్ శర్మ, ఉపాధ్యక్షులు బద్దు సాయి విశ్వనాథ శర్మ, చంద్రశేఖర్ శర్మ , మీడియా ఇన్చార్జిలు గాదెగిరిధర్, ఈటూరి రజినీకాంత్ ,గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి సురభి ప్రభాకర్ శర్మ ,నరహరిరావు, వెంకటాచార్యులు ,తదితరులు పాల్గొన్నారు. ప్రచార కార్యదర్శి గంపశశి కుమార్ శర్మ,

**బ్రాహ్మణ సంఘం కమిటీని సన్మానించిన పట్టణ తాపీ మేస్త్రి మేస్త్రి సంఘం**

దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం నూతన కమిటీకి దేవరకొండ పట్టణ తాపీ మేస్త్రి సంగం శుభాకాంక్షలు తెలియజేస్తుందని దేవరకొండ శ్రీరామ తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షులు శిరముని రాములు అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులతో పాటు కార్యవర్గాన్ని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘం మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు .ఈ కార్యక్రమంలో కార్యదర్శి జింకల మధు, ఉపాధ్యక్షులు పంగ శీను, కోశాధికారి వాసు, ప్రచార కార్యదర్శి శేఖర్ ,సహాయ కార్యదర్శిలు కొమ్మనేని శివ ,తదితరులు పాల్గొని సన్మానించారు.



# మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని రక్షించుదాం

**ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలి షబ్బీర్**







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బిబిపేట మండల కేంద్రంలోని ఎస్ఆర్ఎం గార్డెన్స్ లో చత్రపతి శివాజీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షబ్బీర్ అలీ. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం.పర్యావరణాన్ని మనం కాపాడితే మనల్ని పర్యావరణం కాపాడుతుంది.కాలుష్య నియంత్రణ మండలి మట్టి గణపతి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించి భక్తులకు అవగాహన కల్పించాలి.20 వేల మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించి ఒక అడుగు ముందుకు వేసిన చత్రపతి శివాజీ ఫౌండేషన్ వారు. ఇలాగే సమాజానికి ప్రజలకు ఉపయోగపడే మరిన్ని మంచి పనులు చేయాలని వారిని ప్రోత్సహించారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు ముందు ముందు ఇంకా ఎన్నో చేపట్టి నా సహాయం కూడా తీసుకోవాలి వారిని కోరుచున్నాను.వారు చేస్తున్న ఉచిత అంబులెన్స్ ఇంటింటి కీ జుట్ బస్తాలను పంపిణీ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు సమకూర్చడం వంటి పనులు చేస్తున్నారు అని వారిని అభినందించారు.



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ పర్యావరణహిత గణేష్ మట్టివిగ్రహాలనుపంపిణీ చేశారు.

## బదిలీ పై వెళ్ళిన శ్యామ్ సుందర్ రెడ్డికి ఆత్మీయ సత్కారం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మాదాపూర్ మండలం ప్రాథమిక పాఠశాలలో రీడ్ టు రీడ్ కార్యక్రమంలో భాగంగా ప్రవాస భారతీయ వాసవి సంఘం 25,259 రూపాయలతో పుస్తక మిత్ర ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు బదిలీ పై వెళ్ళిన శ్యామ్ సుందర్ రెడ్డి కి ఆత్మీయ వీడ్కోలు జరిగిందని తెలిపారు ముఖ్య అతిథిగా ఏ ఏ పి సి చైర్మన్ శాంతి మేడం పాల్గొన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ రావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బసవ లింగం, పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు హనుమంతు ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రఘుపతి రెడ్డి ఉపాధ్యాయులు ఎస్ బాలమణి , ప్రేమ్ కుమార్, రాజా గోపాల్ రెడ్డి, లీలా దేవి,బాలమణి, ప్రసాద్, సారిక, శ్రీధర్ రెడ్డి, కొత్త గూడ ఉపాధ్యాయులు, నాగయ్య, రమేష్, పద్మ వాణి, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొండల్ యాదవ్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం



తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ చీఫ్‌గా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌ను నవబుపెట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ శుక్రవారంమర్యాదపూర్వకంగా కలిశారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న మహేష్ కుమార్ గౌడ్‌కు కాంగ్రెస్ అధిష్టానం పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించడం చాలా ఆనందకరమని సంతోషం వ్యక్తపరిచారు. నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## జ్యోతిష్య పండితులు శ్రీ క్రాంతి పటేల్ గారి ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ




నీలగిరి వార్త

ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన జ్యోతిష పండితులు బగలాముఖి పీఠ వ్యవస్థాపకులు అయినటువంటి శ్రీ క్రాంతి పటేల్ గారు శుక్రవారం రోజు ఉచిత మట్టి వినాయకుల పంపిణీ చేయడం జరిగింది 300కు పైగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు ప్రతి సంవత్సరం మట్టి వినాయకులను బగలాముఖి పీఠం తరపున పంపిణీ చేయడం జరుగుతుందని క్రాంతి పటేల్ గారు తెలియజేశారు ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని అలాగే చేతివృత్తుల వారిని ప్రోత్సహించాలని క్రాంతి పటేల్ గారు తెలియజేశారు సనాతన హైందవ ధర్మానికి సంబంధించిన సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో సేవా కార్యక్రమాల్లో శ్రీ భగలాముఖి పీఠం ఎల్లప్పుడు ముందు ఉంటుందని క్రాంతి పటేల్ గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పట్టణ వ్యాపారవేత్తలు బగలాముఖి పీఠం భక్తులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి సీనియర్ నాయకులు: చికోటి ప్రవీణ్ కుమార్

నీలగిరి వార్త హైదరాబాద్:-



బిజెపి సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త, గోరక్ష కులు, ఆధ్యాత్మిక సేవా తత్పరులు డాక్టర్ చికోటి ప్రవీణ్ కుమార్ రెండు రాష్ట్రాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా చికోటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 1892లో బాలగంగాధర్ తిలక్ పిలుపు మేరకు బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా భారతీయులందరి సంఘటితం చేయడానికి వినాయక చవితి వేడుకలు నవరాత్రులు ప్రారంభమ య్యాయని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎంతో ఘనంగా నిర్వహిస్తారని డాక్టర్ చికోటి ప్రవీణ్ కుమార్ తెలియజేయడం జరిగింది.

## పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### ప్రముఖ నటుడు బెల్ ప్రసాద్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నలగండ్ల హూడ రెసిడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూప్ ఫౌండేషన్ సహకారంతో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేసారు .ప్రకృతిలో మార్పుల నేపథ్యంలో మట్టివిగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇలాంటి కార్యక్రమం చేపట్టిన హెూప్ ఫౌండేషన్ అధ్యక్షుడు కొండ విజయ్‌ని అభినందించారు. హెూప్ ఫౌండేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ మాట్లాడుతూ ఇకముందు ప్రతి సంవత్సరం విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అధిక సంఖ్యలో



పాల్గొన్నారు.కార్యక్రమంలో కాలని నాయకులు మధు సూదన్ రావు, కరుణాకర్ రెడ్డి,విజయేందర్ రెడ్డి,శ్రీధర్, సుబ్బరాజు, విజయ్ రెడ్డి, రమణ విజయ్, సంతోష్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ కోర్సులలో మిగులు సీట్ల భర్తీకి ప్రవేశం ప్రిన్సిపల్ సురేంద్రబాబు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

కొత్తగా దరఖాస్తు చేసుకొనుటకు 5-9-2024 నుండి 20-09- 2024 ఉదయం 11 గంటల వరకు చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. ఇదివరకు జరిగిన విడుదలలో దరఖాస్తు చేసిన వారు మళ్ళీ చేయాల్సిన అవసరం లేదన్నారు.పదవ తరగతి / ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు ఈ అవకాశం కలదు అయితే కొన్ని కోర్సులకు మాత్రమే ఎనిమిదో తరగతి ఉత్తరం అయిన విద్యార్థులు అర్హులని ఆ వివరాలన్నీ వెబ్సైట్లోని పొందు పరిచినట్లు ఆయన తెలిపారు. 1-08-2024నాటికి 14 సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులకు అర్హులు అయితే ఏ వయసు వారైనా దరఖాస్తులకు అర్హులేనన్నారు. వర్జినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి హెచ్ టీ టి ఐటిఐ తెలంగాణ గవర్నమెంట్. ఇండియా వెబ్సైట్లో అప్లోడ్ చెయ్యాలని తెలిపారు.ప్రభుత్వ ప్రైవేటు ఐ.టి.ఎ లలో ఖాళీగా ఉన్న సీట్లకు అడ్మిషన్ కోరుకునే అభ్యర్థులు 11- 9 -2024 నుండి 20-09- 2024 ఉదయం 11 గంటల వరకు ప్రతి రోజు ఐటిఐని సంప్రదించవలసిందిగా తెలిపారు. మధ్యా



హ్నం నిర్దిష్టమైన వారికి కౌన్సిలింగ్ చేయబడునని అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. పైన నిర్దేశించిన పద్ధతిన ప్రతిరోజు 11-9-2024 నుండి 20-9-2024 వరకు జరుగునని, మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని తెలిపారు. మిగతా వివరాలకు 917747 2488, 8555865421 , 9177954208 సంప్రదించాల్సిందిగా ఆయన ఆ ప్రకటనలలో తెలిపారు.

## గణేష్, మీలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**- అపోహలు, అసత్య ప్రచారాలను నమ్మొద్దు,ఐక్యమత్యంతో ఉంటేనే శాంతి వాతావరణం.**

**- వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో రాబోయే పండుగలు మీలాద్ ఉన్ నబీ మరియు గణేష్ ఉత్సవాలను దృష్ట్యా పలు శాఖల అధికారులు వివిధ కమిటీ సభ్యులతో కలసి ఏర్పాటు చేసిన శాంతి సమావేశంలోజిల్లాఎస్పీముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ వచ్చే మీలాద్ ఉన్ నబీ మరియు వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని, మీలాద్ ఉన్ నబీ , గణేశ్ చవితి, నిమజ్జన ఉత్సవాలలో కొందరు ఆకతాయిలు సృష్టించే వధంతులను, అసత్య ప్రచారాలను నమ్మొద్దన్నారు, ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీస్ అధికారులను సంప్రదించాలని, వికారాబాద్ అంటేనే మతసామరస్యతను చాటుతుందని, దానిని అందరు



కాపాడుకోవాలన్నారు. మండపాల వద్ద డీజే, సౌండ్ లతో ఇతరులను ఇబ్బందులు పెట్టరాదన్నారు. నిమజ్జనం రోజున వినాయకులను వరస క్రమం లో పెట్టి ట్రాఫిక్ జామ్ లు కాకుండా చూడాలని, వినాయక ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఒక్క వినాయకుని మండపం దగ్గర,మీలాద్ ఉన్ నబీ ర్యాలీ లలో వాలంటీర్ల పెట్టుకొని పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని, ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు అధికారులకు సులువుగా ఉంటుందని తెలిపినారు.

ఇట్టి కార్యక్రమంలో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , వికారాబాద్ మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేశ్ , వివిధ కమిటీల సభ్యులు మాధవ రెడ్డి, తాశ్వర్ అలీ , వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు కరెంట్ డిపార్ట్మెంట్ ఏఈ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ,వికారాబాద్ పట్టణ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, మీలాద్ ఉన్ నబీ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మట్టి గణపతి పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్

### గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శు



క్రవారం మట్టి వినాయకులను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, పర్యావరణ కాలుష్యం కాకుండా కాలుష్య రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలి, మా లక్ష్యానికి స్పందించి అలాగే మట్టి వినాయక ప్రతిమలను పూజించడం వల్ల కాలుష్యం నివారణ పాటు పడవచ్చని అలాగే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డు కౌన్సిలర్లు, అనుష ప్రసన్న, రాణి మహేష్, వనిత రామ్మోహన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీ మిఠాయి స్వీట్ హెూమ్ బేకరీ షాప్‌ను ప్రారంభించిన బిజెపి కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ఎదురుగా ఢిల్లీ మిఠాయి వాళ్ళ స్వీట్ హెూమ్ బేకరీ నంకిన్ చాట్ జ్యూస్ షాప్ ను గురువారం రోజు ప్రారంభించిన బిజెపి కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బిజెపి కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ ప్రారంభోత్సవంలో పాల్గొని, ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఢిల్లీ మిఠాయి వాళ్ళ యాజమాన్యానికి మరియు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతు చాలా రకాల స్వీట్స్ తో క్వాలిటీలో ఎలాంటి కాంప్రమైజ్ కాకుండా మంచి రుచికరమైన స్వీట్స్ అందిస్తున్నారని అలాగే రేపు రాబోయే వినాయక చవితి సందర్భంగా వినాయకుడికి సమర్పించే లడ్డు కూడా 200 రూపాయలకే కిలో తక్కువ ధరకే అందిస్తారని తెలిపారు. రాబోయే రోజుల్లో వ్యాపారం దిన దిన అభివృద్ధి చెందలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, నాయకులు హారిక,




కాట్రోత్ రవి, రాజు, రంజిత్, నరేష్, రెడ్డి, లింగం, తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా మృతి తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి తీరని లోటు

### తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు..



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈ ఉదయం జిట్టాబాలకృష్ణారెడ్డి తుది శ్వాస విడిచారు.. తెలంగాణ ఉద్యమంలో వీరోచితంగా పోరాడిన తెలంగాణ ముద్దుబిడ్డ మన జిట్టా పోరాటాలలో దిట్ట అని. తాను అన్న జిట్టా తో తెలంగాణ ఉద్యమంలో తన కుసహచవుడిగా పాల్గొనడం తన సుకృతంగా భావిస్తున్నానని.భువనగిరి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు అతను కూడా పోటీ చేశాడని. వివాదరహితుడు .మంచి వాడు జిట్టఫౌండేషన్ పెట్టి ఎన్నో రకాలుగా ప్రజలకు అక్కర పడే కార్యక్రమాలను చేసిన ధీరుడు అని తన సొంత ఆస్తులు అమ్ముకొని భువనగిరి నియోజకవర్గం గ్రామ గ్రామాన మంచినీటి ప్లాంట్లను పెట్టి పల్లె ప్రజలకుసౌకర్యాలను కల్పించి వివేకానంద స్ఫూర్తితో సరూర్నగర్ వివేకానంద స్టాచ్ జిట్టా రాధమ్మ ఫౌండేషన్ తరపున నెలకొల్పిన మహాను బావుడని పోచంపల్లి రమణారావుకొనియాడారు. ఇంకా ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పామరాజు విజయ్ కుమార్. తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు. మంత్రి సునీల్, ఆర్కే దేశ్ముఖ్, కరకం పట్ల రామారావు .అక్కిరాజు దుర్గాప్రసాదు,కానాల శ్యాంసుందర్రావు. దేవులపల్లి అశోక్ కుమార్, దేవులపల్లి బాలచందర్ గంప రామారావు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లిలోని పలు ప్రాంతాలను ఎమ్మెల్యే గాంధీతో కలిసి పరిశీలించిన జి హెచ్ ఎం సి కమీషనర్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

జి హెచ్ ఎం సి కమిషనర్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కార్పొరేటర్లు సంబంధిత అధికారులతో కలిసి అమీన్‌పూర్ నుండి శ్రీదేవి రోడ్, ఖాజాగూడ ఐఐఐ టి జంక్షన్ల అభివృద్ధి, లింగంపల్లి రబ్ ప్రదేశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు ప్రతిపాదిత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యమైన రోడ్డు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు మరియు వివిధ విభాగాల మధ్య సమన్వయం అత్యవసరం అని కమిషనర్ పేర్కొన్నారు. ఈ పనులు ద్వారా ప్రజల రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా చేపట్టనున్నట్లు తెలిపారు.

## సకాలంలో జీతాలు చెల్లించాలి

### ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రామావత్ సక్రు నాయక్



హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 6):

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న, మెడికల్, హౌస్ కీపింగ్ సెక్యూరిటీ, కాంట్రాక్టు కార్మికులు చాలి, చాలని. జీతాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏఐటీయూసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రామావత్ సక్రు నాయక్ అన్నారు. వారికి ఇచ్చే అరకొర జీతాలలో పిఫ్ ,ఈ ఎస్ఐ లను కటింగ్ చేసిన అమౌంట్ లు కార్మికుల ఖాతాలలో జమ కావడం లేదని అన్నారు. పదిమంది కార్మికులు చేయవలసిన పనిని ఆరుగురు తోనే చేయించుకొని, కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని చెప్పి మోసం చేసింది అన్నారు. ఈ ప్రభుత్వమైనా సకాలంలో జీతాలు చెల్లించి, పిఫ్,ఈ ఎస్ఐ ల అమౌంట్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని. కాంట్రాక్టర్ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

## బిబిపేట పెద్ద చెరువును సందర్శించిన ప్రభుత్వ సలహాదారు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బిబిపేట పెద్ద చెరువును అధికారులతో కలిసి సందర్శించిన ప్రభుత్వ సలహా దారు మహమ్మద్ అలీ షబ్బీర్.జలకలను సంతరించుకొని నిండుకుండలా బీబీపేట పెద్ద చెరువు ఉన్నదని ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, భారీ వర్షాలతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకుంటామన్నారు.బిబిపేట చెరువు నిండటం రైతులకు శుభ సూచకమన్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో పూర్తిగా నిండింది. స్థానిక రైతులు తన దృష్టికి సమస్యలను తీసుకువచ్చారు. మీ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



# వరద బాధితులను అక్కున చేర్చుకున్న లయన్స్ క్లబ్

**50 వేల రూ.విలువ గల బియ్యం నిత్యావసరాల పంపిణీ**

**ధైర్యంగా ఉండండి మీకు మేము అండగా ఉన్నాం**

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొలికొండ**




**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 6:**
ఉగ్రరూపం దాల్చిన మున్నేరు వరదలో ముంపులో ఖమ్మం నగరం అతలాకుతలమైంది. నగరం లోని మున్నేరు నదీ ప్రవాహక ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలు వారి నివాసాలు పూర్తిగా మునిగిపోయాయి దాంతో వారు కట్టుబట్టలతో నిస్సహాయులయ్యారు. ఈ హృదయవిదారక సంఘటనకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం తీవ్రంగా స్పందించి ప్రతిరోజు నగరం లోని ఏదో ఒక చోట వరద బాధితులను ఆదుకుంటూ వారికి అండగా నిలిచారు. మేమున్నాం మీరు ధైర్యంగా ఉండండి అంటూ లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బొలికొండ శ్రీని వాసరావు, గెల్లా శ్రీరామ్ లు వరద బాధితులకు ధైర్యం చెబుతూ బియ్యం, బట్టలు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్నారు శుక్రవారం నగరం పరిధిలోని తుమ్మల గడ్డ ప్రాంత వరద బాధితులకు దాదాపు 50 వేల రూపాయల విలువగల బియ్యం నిత్యావసర వస్తువులు దాదాపు 50 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వరరావు, గోవిందరావు, గోవర్ధన్, దుర్గా నాగేశ్వరరావు, కృష్ణారెడ్డి, జనార్ధన్ ఏటికూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ సమ్మేళనంకు ఏర్పాట్లు పూర్తి

**రేపు ఎస్ఆర్ బిజిఎన్ ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

**ఖమ్మం సెప్టెంబర్ 6,:**
యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అపూర్వ సమ్మేళనం సెప్టెంబర్ 8న నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఈరోజు కార్యవర్గం సమావేశం అనంతరం ఆ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అద్యక్ష, కార్యదర్శులు నల్లమోతు తిరుమల రావు,వీరవల్లి ఆనంద్ కుమార్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అతివృష్టిమూలంగా కొంత సభ్యుల్లో ఆందోళన తలెత్తి నప్పటికీ కార్యక్రమంకు ఉన్న ప్రాదాన్యత లరిత్య షెడ్యూల్ ప్రకారమే జరపాలని నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.ఇప్పటికే ముఖ్య అతిథులు ఆహ్వానం తోపాటు స్వాగతం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు వెల్లడించారు.తొలుత కళాశాలభూరి విరాళం దాత గెంటేల నారాయణరావు విగ్రహం కు పూలమాల వేయడంతో పాటు, ఆయన 65వవర్ధంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.అనంతరం 1) అఖండ జ్ఞాన జ్యోతి గెంటేల నారాయణరావు బయోగ్రఫీ,2) చదువులమ్మ ఒడిలో జ్నాప కాలం పుస్తకాలు ఆవిష్కరణ కార్యక్రమం, అటు తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభం కుముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి వర్యులు మల్లు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకోలు నీరజ, కళాశాల ప్రిన్సిపాల్ డా.మహమ్మద్ జకీరుల్లా, జిల్లా కలెక్టర్ తదితరుల తోపాటు , విశిష్ట అతిథులుగా ఈకళాశాలలలో చదివిన మాజీ,తాజా యంయల్ఏ, యంపి, యంయల్సీ లను ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు.వీలున్నంతవరకు 1956-2023వరకుపూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం లో పాల్గొనాలని,సరికొత్త స్ఫూర్తితో కార్యక్రమాల నిర్వాహణ జరుగుతుందని వారు తెలిపారు.

# మహేష్ కుమార్ గౌడ్ నియామకం హర్షణీయం

**నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జావేద్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 6:**
బీసీ వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ ను పీసీసీ అధ్యక్షుడిగా నియమించడం పట్ల ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరోసారి బీసీలకు పెద్దపీట వేసిందని కొనియాడారు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఇప్పటికే బీసీలకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యం కల్పిస్తోందని, తాజాగా బీసీ - గౌడ్ సామాజిక వర్గానికి చెందిన బొమ్మా మహేష్ కుమార్ గౌడ్‌ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ (టీపీసీసీ) అధ్యక్షుడుగా నియమించడం సంతోషకరమని పేర్కొన్నారు. జనాభాలో 50శాతంకు పైగా ఉన్న బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి అత్యంత ఆదరాభిమానాలున్నాయని ఈ నిర్ణయం పట్ల మరోసారి వ్యక్తమైందన్నారు. నూతన టిపీసీసీ అధ్యక్షులుగా నియామకం అయినా మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# భారీవర్షాల కారణంగా గృహాలు కూలిన లబ్ధిదారులకు నిత్యవసర సరుకుల పంపిణీ



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 6**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలోఇటీవలకురిసిన భారీవర్షాలకు ఇల్లు కూలిపోయినందున ఇంటి యజమాని మునగలేటి సీతమ్మ,కు ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు, తహసిల్దార్ %ఽ% ఎంపీడీవో,ఆధ్వర్యంలో 10 కేజీల బియ్యము, మరియు నిత్యవసర సరుకులు ఆర్థికసాయంగా గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు,%ఽ% గ్రామపంచాయతీ సిబ్బంది,ఆకుటుంబానికి అందజేశారు,ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఇన్చార్జ్ పనస శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి అప్పారావు, పనస చిన్న శీను, మాజీ ఉపసర్పంచ్ పాతకోట్ల బాలయ్య,జూకూరి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మహిళానాయకురాలు పనస లక్ష్మి, 1వసంఘబంధంఅధ్యక్షురాలు మునగలేటి తిరుపమ్మ,2వ సంఘ బంధం అధ్యక్షురాలు చిర్ర శారద,పాతకోట్ల సురేష్, సోమపంగు రాములు, గ్రామపంచాయతీ సిబ్బంది పేర్ల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చేయూత

**వరద బాధిత జర్నలిస్టులకు నిత్యవసరంల పంపిణీ**

**జర్నలిస్టు కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా నేనున్నా**

**ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 6:**
జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని మరోసారి చాటిచెబుతూ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వరద బాధిత జర్నలిస్టులకు చేయూతను అందించారు. భారీ వరదలకు ఖమ్మం లోని అనేక ప్రాంతాలు జలమయమై తీవ్ర నష్టానికి గురిచేశాయి. వరద దాటికి సర్వం కోల్పోయి కట్టుబట్టలే మిగిలిన పరిస్థితుల్లో పలువురు వరద బాధిత జర్నలిస్టుల కుటుంబాలకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వద్దిరాజు రవిచంద్ర నివాసంలో శుక్రవారం పలువురు జర్నలిస్టులకు నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాలకు ఏ సమస్య వచ్చినా తను ఉన్నానని, గతంలో కూడా అనేక సందర్భాలలో జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తన వంతు సహకారం ఉంటుందన్నారు. వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని, వారికి చేదోడు వాదోడుగా అండగా ఉండాలన్న సంకల్పంతో వరద బాధితులకు ఉడత భక్తిగా తన వంతు సహాయం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి కె. రామనారాయణ, టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి,డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సివిఆర్ శ్రీను, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, యూనియన్ నగర అధ్యక్షులు బి. రాఘవ, (ఐజే యు) నగర ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ , జిల్లా నాయకులు అమ్మ ఉపేందర్, రాజు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొ ప్పల రాంబాబు, వెంకటకృష్ణ, సాయి, ఉత్కంఠం శ్రీను, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామవరద బాధితలకు నిత్యవసరసరుకుల పంపిణీ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 6**
మునగాల: మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో ఇటీవల కురిసిన భారీవర్షాలకు నష్టపోయిన గృహ యజమానులకు, ఈరోజు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, మండల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఆధ్వర్యంలో నరసింహపురం గ్రామపంచాయతీ పరిధిలో, ఐదుగురు లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడంజరిగింది, ఈ కార్యక్రమంలో మునగాల మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాపరాజు రామారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, గ్రామ పెద్దలు బొమ్మ చిన్న



వెంకన్న, కారంగుల వెంకటనాగ సైదులు, గుండు లక్ష్మీనారాయణ, లబ్ధిదారులు మంద వీరయ్య, కిన్నెర గురవయ్య, ఇంద్రగంటి శ్రీనివాస్, కిన్నెర కోటేష్, మిరియాల రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

# 44 ఏళ్లుగా మట్టి విగ్రహాలను తయారు చేస్తున్న చోల్లేటి భాస్కరాచారి

**మట్టి విగ్రహాల తయారీలో భాస్కరాచారి**

**వారం ముందు నుంచే మట్టి కొనుగోలు**

**మట్టి వినాయకులు తయారుచేసి పంపిణీ**

**మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని ఉద్యమం చేస్తున్న చోల్లేటి భాస్కరాచారి**

**ఎప్పటికైనా మట్టి విగ్రహాల ప్రతిష్ట జరుగుతుందన్న భాస్కరాచారి**

**రసాయన వినాయకులతో నీటి కాలుష్యం**

**వినాయకుని రూపం రంగులు కాదు భక్తి భావం పెంపొందించుకోవాలి**

**దేవరకొండ పట్టణ గాంధీ బజారు చెందిన చొల్లేటి భాస్కరాచారి**

**దేవరకొండ నీలగిరి వార్త**
వినాయక చవితి వచ్చిందంటే దేవరకొండ పట్టణంలోని గాంధీ బజారుకు చెందిన చొల్లేటి భాస్కరాచారి మట్టి వినాయకుల తయారీలో నిమగ్నమవుతారు. వారం రోజుల ముందే చెరువు బంక మట్టిని ట్రాక్టర్ల ద్వారా తీసుకువచ్చి తన స్వర్ణకార దుకాణం వద్ద అందమైన మట్టి వినాయకులను తయారు చేసి ఉచితంగా అందచేస్తారు



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుండి మట్టి వినాయకులను తయారు చేసి ఇస్తున్నానని తెలిపారు. గత 44 సంవత్సరాలుగా తన తండ్రి దగ్గర నుంచి వచ్చిన మట్టి వినాయకుల తయారీ తాను తన కుమారుడు సైతం నేర్చుకొని అచ్చం అందంగా ముచ్చటైన బొజ్జ గణపయ్యలను తయారు చేస్తున్నానని తెలిపారు. వృత్తి రీత్యా స్వర్ణకారుడైన చొల్లేటి భాస్కరాచారి మట్టి విగ్రహాలను చేతితో తయారు చేయడంలో మంచి కళాకారుడుగా గుర్తింపు పొందారు. రసాయన వినాయకులను తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్టించడం ద్వారా నీటి కాలుష్యం తో పాటు ఆ నీటిని తాగిన పక్షులు పశువులు సైతం ప్రాణహాని ఉందని గత 40 సంవత్సరాల క్రిందటనే తాము గ్రహించి మట్టి విగ్రహాలను ప్రతి ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సైతం మట్టి విగ్రహాల వైపు మళ్ళించేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఇప్పటికే ప్రభుత్వం సైతం మున్సిపాలిటీల ద్వారా మట్టి వినాయకుల పంపిణీ జరుగుతుందని అందుకు కొంత సంతోషిస్తూనే పెద్ద విగ్రహాలను సైతం మట్టితో చేపట్టినట్లయితే భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందని ఆయన తెలిపారు.

# అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**సిపిఎం నాయకులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**






**గట్టుపల, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 6:**
అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం నాయకులు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం గట్టుపల్ మండల పరిధిలోని తెరటుపల్లి గ్రామంలో బండ యాదయ్య, బొడ్డుపల్లి సత్తయ్య స్థూపావిష్కరణ సందర్భంగా సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు బొట్టు శివకుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కామ్రేడ్ సత్తయ్య, యాదయ్య వారి లేని లోటు పార్టీకి తీరని లోటని, వీరిద్దరూఎంతో క్రమశిక్షణతోసిపిఎం పార్టీలో చురుకైన పాత్ర పోషించారని ఆయన కొనియాడారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వారు ముందుండి నడిపించే వారని ఆయన అన్నారు. కామ్రేడ్ యాదయ్య,సత్తయ్య చనిపోవడం వల్ల కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయారనివారు ఆవేదన వ్యక్తం చేశారు. కామ్రేడ్ యాదయ్య రైతు కూలీ సమస్యల పట్ల కూలి పోరాటంలో ఆయన ముందుండేవారన్నారు. వీరిద్దరూ కామ్రేడ్స్ ఎర్రజెండా భుజాన వేసుకొని, రైతాంగ సమస్యల పట్ల, చేతివృత్తుల సమస్యల పరిష్కారం కొరకు, గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం పోరాడే వారని ఆయన అన్నారు. దోపిడీ లేని సమాజం కోసం నిరంతరం పోరాడేది ఎర్ర జెండానే అన్నారు. దున్నేవాడికే భూమి కావాలని, దొరలకు, జమిందార్లకు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి ఆనాడు 4000 మంది వీర తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైనారని ఆయన అన్నారు.ఆనాడు కమ్యూనిస్టుల పోరాటం వలన 10 లక్షల భూమిని పంచిన చరిత్ర ఎర్ర జెండాదే అని ఆయన అన్నారు.
సిపిఎం జిల్లా కార్యదర్శిముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ,అనేక పోరాటాలకుత్యాగాలకు నిలయమైన తేరటుపల్లి గ్రామంలో పుట్టిన కామ్రేడ్ బండయాదయ్య, బొడ్డుపల్లి సత్తయ్యలు తను నమ్మిన సిద్ధాంతం కోసం, పార్టీ కోసంనిరంతరం కృషి చేశారని ఆయన అన్నారు. ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా కమ్యూనిస్టు యోధుడిగా నిలబడి ఆ గ్రామ ప్రజల మన్నుల చురగొన్న మంచి వ్యక్తిత్వం కలిగిన నాయకులు సత్తయ్య, యాదయ్య అని ఆయన అన్నారు.వారి కుటుంబాల మొత్తం కమ్యూనిస్టు పార్టీలో ఉంచడంలో వారి కృషి మరువలేనిదని ఆయన అన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుబండ శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శికట్ట నరసింహ,జిల్లా కమిటీ సభ్యులుకర్నాటి మల్లేశం,మండల నాయకులుపగిల్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మల్గే శ్రీశైలంఅచ్చిన శ్రీనివాస్,కర్నాటి సుధాకర్,వరికుప్పల ముత్యాలు, జెర్రిపోతుల ధనంజయ గౌడ్,వల్లూరు శ్రీశైలం,కట్ట శీను,బండ లింగయ్య,ఎండి రబ్బాని,పబ్బు మారయ్య,కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ హెల్త్" చేయూత!

**వంద మంది వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 6:**
నగరం నడి బొడ్డున మున్నేరు ప్రకోపానికి చెల్లాచెదురైన బాధిత కుటుంబాలకు "స్టార్ హెల్త్" ఇన్సూరెన్స్ కంపెనీ బాసటగా నిలిచింది. ఊహించని రీతిలో విరుచుకుపడిన భయానక వరదలకు సర్వం కోల్పోయిన వంద కుటుంబాలకు "స్టార్ హెల్త్" నిత్యావసర వస్తువులను పంపిణీ చేసింది. ఖమ్మం శివారులో ఉన్న మున్నేరు బాధిత ప్రాంతమైన అగ్రహారం కాలనీలో వంద కుటుంబాలకు శుక్రవారం "స్టార్ హెల్త్" సిబ్బంది నిత్యావసరాలను అందజేశారు. మున్నేరు ప్రతాపానికి కట్టు బట్టలతో బయటికి వచ్చిన వంద కుటుంబాలను ఆదుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని సంస్థ సిబ్బంది ఈ సందర్భంగా ఆనందం వెలిబుచ్చారు. "స్టార్ హెల్త్" రీజినల్ హెడ్ కేబీబీ శ్రీనివాస్, జోనల్ మేనేజర్ సురేష్, ఏరియా మేనేజర్ సాంబశివరావు, మార్కెటింగ్ మేనేజర్లు శ్రీరామనేని రామారావు, పి. సంజయ్ కుమార్, ఆర్ శేఖర్, బి లింగరాజు, పి మల్లిఖార్జున్, ఎన్ రాజీవ్, ఉపేంద్ర, మణికంఠ, జి రాంపండు, కె రమేష్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, ఏజెంట్ల సహాయ సహకారాలతో ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఉచితంగా వినాయకుని మట్టి విగ్రహాల పంపిణీ



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 6:**
కాలుష్య నివారణలో భాగంగా నగరంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వినాయకుని మట్టి విగ్రహాలను పలు స్వచ్ఛంద సేవా సంస్థలు విద్యాసంస్థలు ఇతర సంస్థలు శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక ఎస్ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల ఆవరణలో ఉదయం వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేయగా, సాయంత్రం బొమ్మ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈ మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. విద్యా సంస్థల చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు ఉచితంగా విగ్రహం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలని వినియోగించి గణపతిని పూజించాలని కోరారు ఈ కార్యక్రమంలో సత్య ప్రసాద్ టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి, ప్రవచకులు వేంకట రాణాప్రతా తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రుల నిర్వాహనకు అనుమతి తప్పనిసరి: ఎస్ ఐ లక్ష్మి నర్సయ్య




**నీలగిరి వార్త పాలకీడు**

పాలకీడు మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో నవరాత్రులు నిర్వహించే ఉత్సవ కమిటీ నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలనీ దీనికిగాను ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పాలకీడు ఎస్ ఐ లక్ష్మి నర్సయ్య తెలిపారు. అలాగేస్థానిక మండల పోలీస్ స్టేషన్ లో అనుమతి కోసం దరఖాస్తు చేయవలసి ఉంటుందనీ, పోలీసుల అనుమతి లేకుండా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడానికి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకొనబడుననీ తెలిపారు.నియమ నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు..

## ఘనంగా బోయ రాజు జన్మదిన వేడుకలు

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిత్రులు,రాంబాబు, సోమయ్య అన్నదానం, పండ్లు, పంపిణీ**





నీలగిరి వార్త /సెప్టెంబర్ 6/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్
గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో బోయ రాజు ఓటి విభాగం లో పని చేస్తూ ఆకస్మికంగా మరణం చెందిన విషయం తెలిసిందే. అయన జన్మదిన వేడుకలని స్నేహితులు రాంబాబు, సోమయ్య, ఏరియా హాస్పిటల్ లో రోగులకు అన్నధానము, పండ్లు పంపిణి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, రాజు మిత్రబృందం నాగయ్య, సైదులు,సోమయ్య, రాంబాబు,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా విలేకరులకు సన్మానం



మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:సెప్టెంబర్ 6
మునగాల: సామాజిక సేవలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవలు అభినందనీయమని మండల సీనియర్ జర్నలిస్ట్, మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు జి.ఎస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వాసవి భవన్ లో జరిగిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారోత్సవాలలో భాగంగా ప్రపంచ జర్నలిస్టు దినంను పురస్కరించుకొని మండలంలోని పాత్రికేయులకు మండలవాసవి క్లబ్ సభ్యులు శాలువా, ప్రత్యేక బహుమతితో గౌరవసన్మానం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన,గౌరవసన్మాన కార్యక్రమంలో మండల సీనియర్ జర్నలిస్ట్, మండల్ ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు జి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుంటారని, సమాజంలో నిరాశ్రయులైన వారికి ఆశ్రయం కల్పించే విషయంలో వాసవి క్లబ్ గా ఉంటుందని కొనియాడారు. మండల వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు వంగవీటి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధినాయకత్వం పిలుపుమేరకు సెప్టెంబర్ ఆరవ తేదీని జర్నలిస్ట్ డే గా పరిగణిస్తారని, అందులో భాగంగానే జర్నలిస్టుల యొక్క కృషిని అభినందిస్తూ సన్మానం చేస్తారని తెలిపారు. జర్నలిస్టులు సమాజంలోని ప్రతి సమస్యను వెలికి తీసి ప్రజలకు తెలిసే విధంగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి పలు సమస్యలను పరిష్కరించడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు కాపర్తి మణికంఠ కుమార్, వాసా శ్రీనివాసరావు, పివిడి ప్రసాద్, కిషోర్ కుమార్, బాబురావు, ప్రవీణ్, అఖిల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జె. సామ్యూల్, కార్యదర్శి ఎస్కే దస్తగిరి, గోవర్ధన్, ఎల్. నాగబాబు, తుమ్మల వెంకటేశ్వర్లు, ఆనంతుల శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్స్ ,లెక్చరర్స్ విద్యారంగానికి చేస్తున్న సేవకుగుర్తుగా"

**గౌరవసన్మానంపొందిన న్యూప్రజాహైస్కూల్ కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి**




మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 6
మునగాల మండలకేంద్రానికి చెందిన న్యూప్రజ్ఞ హైస్కూల్ కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి, ప్రైవేట్ టీచర్స్ %౿% లెక్చరర్స్ విద్యారంగానికి చేస్తున్న సేవకు గుర్తుగా హైదరాబాదులో సుందరయ్యకళాభవన్ లో రాష్ట్ర ఉన్నతవిద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, మరియు విజ్ఞాన దర్శిని రాష్ట్రఅధ్యక్షులు రమేష్ గార్ల చే రాష్ట్రస్థాయిలో గౌరవసన్మానం పొందిన, న్యూప్రజ్ఞ హైస్కూల్ కరస్పాండెంట్ కాంచానికృష్ణమూర్తి మాట్లాడుతూ, గత 35 సంవత్సరాలుగా విద్యను అందిస్తున్న, ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ విద్యారంగానికి చేస్తున్నమా సేవలనుగుర్తించి,ఈరోజు సన్మానించినందుకు ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ విద్యారంగం,టి.పి. టి.ఎల్.ఎఫ్. యూనియన్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు,

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని లయన్స్ క్లబ్ సర్వీసు సెంటర్ నందు గురువారం సాయంత్రం సూర్యాపేట పట్టణంలోని పలువురు ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ప్రాజెక్టు ఆఫీసర్లు ఫిరోజ్ కుమార్ మరియు మీలా వంశి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని అన్నారు. ప్రతి విద్యార్థికి తరగతి గదిలో సమాజం పట్ల అవగాహన ను, విషయ పరిజ్ఞానం, సబ్జెక్టు లను భోధించేది, వ్యక్తినిర్మాణం చేసేది ఉపాధ్యాయులే అని అన్నారు. పాఠశాలలోనే విద్యార్థి భవిష్యత్తు ప్రణాళిక రూపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కన్వీనర్ పటేల్ నర్సింహ రెడ్డి, కో కన్వీనర్ నూకల వెంకటరెడ్డి, రీజనల్ చైర్మన్ గుడిపూడి వెంకటేశ్వర రావు, సెక్రటరీ వెంపటి శభరి నాథ్, న్యాయవాది బొమ్మగాని శ్రీనివాస్ లు, ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొమ్మడి కృష్ణయ్య నాగమణి, పోతుగంటి శ్రీనివాస రావు, కె.సత్యనారాయణ రెడ్డి, ఉపేందర్ , పి. గీత, పుప్పాల వీరన్న, కృష్ణమూర్తి, కృష్ణమాచార్యులు, మమత, చీకూరి కృష్ణ, మల్లికార్జున్, ముత్యాల స్వాతి, కావేటి కృష్ణ ప్రియ, సులోచనలను సన్మానించారు.

## మట్టి వినాయకుల పంపిణీ



**మట్టి వినాయకులనే ప్రతిష్టిద్దాం మానవాళి మనుగడకు పాటుపడదాం**
**రసాయన రహిత వినాయకులను పూజిద్దాం**
**లయన్స్ క్లబ్ ద్వారా మట్టి వినాయకుల ప్రతిష్ట ప్రచారం**
**నీటి కాలుష్యాలు లేని సమాజం నిర్మిద్దాం**
**వినాయక చవితి అందరి కుటుంబాలలో ఆనందాలు వెల్లివిరియాలి**
**దేవరకొండ అధ్యక్షులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ**



దేవరకొండ నీలగిరి వార్త
రసాయనలతో కూడిన వినాయకులను ప్రతిష్టించడం ద్వారా జీవకారుణ్యం తోపాటు మానవాళి మనుగడకు ఆటంకంగా మారుతుందని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో శుక్రవారం బస్టాండ్ వద్ద 200 లమట్టి వినాయకులను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సమాజ హితంతో పాటు సామాజిక చైతన్యంతో పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతుందని ప్రకృతినీ కాపాడు కుంటూ ప్రళయాలను అరికట్టాలని ప్రతి వ్యక్తి ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి ప్రకృతిని పెంపొం దించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సముద్రాలప్రభాకర్ జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య, డాక్టర్ పి జె శాంసన్, గాజుల రాజేష్, జగిని కృష్ణయ్య, వనం శ్రీనివాస్, కుంచకూరి లక్ష్మణ్ ,నీల బుచ్చయ్య ,నల్లమాద నారాయణ రెడ్డి , కర్నాటి గోవర్ధన్, నీల రవికుమార్, లకుమారపు మల్లయ్య, గుడెల్లి రమేష్, ఏలే కుమార్, పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపిలో జిల్లా ప్రజలు సభ్యత్వం తీసుకోవాలి

**బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభించిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు**
**సభ్యత్వం నమోదు కోసం 8800 00 2024 కు మిస్ డ్ కాల్ చేయాలి**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-
ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కోసం 8800 00 2024 నంబర్ కు మిస్ డ్ కాల్ చేయాలని అన్నారు. శుక్రవారం నాడు సూర్యాపేట పట్టణంలోని బిజెపి కార్యాలయం నందు జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని పార్టీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ హబీద్‌కు పార్టీ సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి బిజెపి సభ్యత్వ నమోదు ప్రక్రియ దేశవ్యాప్తంగా జరుగుతుందని, సెప్టెంబరు ఒకటవ తేదిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆన్ లైన్ లో మొదటి సభ్యత్వం తీసుకున్నారని, ఆన్ లైన్ లో బిజెపి సభ్యత్వం నమోదు ప్రక్రియ లో జిల్లా ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని పార్టీ కి మద్దతు ఇవ్వాలని అన్నారు. దేశభక్తి , జాతీయ వాద భావ జాలంతో భారత్ ను నరేంద్ర మోడీ శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దారని ఆయన అన్నారు. తెలంగాణ లో గతంలో పరిపాలించిన బిఆర్ ఎస్ పార్టీ అవినీతిలో కూరుకు పోయిందని, బిఆర్ ఎస్ ప్రజాదరణ కోల్పోయిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయడం లేదని, మహిళలకు ఇచ్చిన హామిలు విస్మరిం చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు ఘనంగా వినాయక చవితి వేడుకలు

**భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన చిన్నారులు**



నీలగిరి వార్త, హుజూర్ నగర్
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ముందస్తుగా వినాయక చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు మట్టితో,పిండితో తయారు చేసిన గణపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రిన్సిపాల్ వెంకటరమణారావు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసేందుకు అన్ని పర్వ దినాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు చదువుతోపాటు ఆధ్యాత్మిక అంశాలను కూడా తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇన్చార్జిలు సంధ్య,నాగకన్య,నాగమల్లేశ్వరి,శ్వేత,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం: సిడిపిఓ వెంకట్ లక్ష్మి



నీలగిరి వార్త , హుజూర్ నగర్
ఆరోగ్యమే మహాభాగ్యం అని సిడిపిఓ వెంకటలక్ష్మి అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.అంగన్వాడి కేంద్రాలలో గర్భిణులకు,బాలింతలకు, చిన్నారులకు ప్రభుత్వం సరైన పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సోమమ్మ,పోషణ్ అభియాన్ కో-ఆర్డినేటర్ రాజేష్, అంగన్వాడీ టీచర్ నసీమా బేగం, ఆర్పి హేమలత, వరలక్ష్మి, బాలింతలు గర్భిణీలు,చిన్నారులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని రక్షించండి

**విన్నపం ఒక పోరాటం అధ్యక్షురాలు చీకూరి లీలావతి**
నీలగిరి వార్త, హుజూర్ నగర్



విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు మట్టి గణ పతిని పూజించాలని అన్నారు. ఈ సం దర్భంగా చీకూరి లీలావతి మాట్లాడుతూ మట్టి గణనాథుని పూజిం చడం వల్ల పర్యావర ణాన్ని రక్షించు కోగ లుగుతామని, నీటిని కలుషితం చేస్తే ఆ ప్రకృతి విలియతాండవం ఎలా ఉంటుందో మనం కళ్లారా ఇప్పుడు చూస్తున్నామని, మరల ప్రకృతి విలయ తాండవం పరిస్థితులు రాకుండా ఉండాలంటే సిద్ధి విఘ్నేశ్వరుని మట్టి విగ్రహం పెట్టి పూజలు చేసి గణేశుడు అనుగ్రహం మనందరిపై ఉండేలా కోరుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ వినాయక చవితి శుభాకాంక్షలను తెలిపారు.

## రవీంద్రభారతి హై స్కూల్లో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు

**అనాదిగా గురుస పరంపర భారతదేశంలో కొనసాగుతుంది**
**గురువు లేని విద్య గుడ్డి విద్య**
**ఎంతటి ఉన్నత స్థితికి ఎదిగిన గురువే కారణం**
**విజ్ఞానా జ్ఞానాన్ని ఎవరు దొంగలించలేరు**
**గురువుల కు గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి సమాజంలో గురువుల పాత్ర**
**సంస్కార వంతమైన చదువు గురువుతోనే సాధ్యం**
**ఉపాధ్యాయుడు విద్యుత్‌తో పాటు విలువలను నేర్పుతాడు**
**ఉపాధ్యాయుడు ఉపాధ్యాయుడే మనకు ఆదర్శం కావాలి**
**ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు**
**ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



దేవరకొండ నీలగిరి వార్త
విద్యతో పాటు సంస్కారాన్ని బోధించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులను గౌరవించుకోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని ఇంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ లెంకెల సత్యనారాయణ రెడ్డి ,రవీంద్ర భారతి హై స్కూల్ కరస్పాండెంట్ లెంకల లక్ష్మి అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని రవీంద్ర భారతి హైస్కూల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ఇరువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ అనాదిగా భారతీయ సంస్కృతిలో గురు పరంపర కొనసాగుతూ వచ్చిందని ఏ వ్యక్తి అయినా ఎంతటి ఎదుగుదలకు గురువే కారణమని రామాయణ మహాభారతలలో సైతం గురు మార్గంలోనే పయనించారని తెలిపారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ఉపాధ్యాయులకు గొప్ప పేరు ప్రతిష్టలు ఉన్నాయని తెలిపారు.నేటి విద్యార్థులు సైతం గురు బోధనలను ఆచరణలో తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులు చైర్మన్





కరస్పాండెంట్ లతోపాటు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల లో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు ఆయా లకు డ్రైవర్లకు సైతం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

- డిస్ట్రిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సిరిగిరి రామచందర్
- జిల్లా స్థాయి సమావేశంలో కలెక్టర్ కు వినతి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి డిస్ట్రిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సిరిగిరి రామ చందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఎంక్వైరీ వేగంగా పూర్తి చేసి చార్జీ షీట్ వేస్తే బాధితులకు న్యాయంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందుతుందన్నారు. ఆ దిశగాఅధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖల సహకారంతో జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. జిల్లాలో ఎస్టీ పథకాల ప్రయోజనాలు గిరిజనులు అందిపుచ్చుకునేలా అలాగే వారి సమస్యలను జిల్లా యంత్రాంగానికి తెలియజేసేలా చూడాలని సంబంధిత అధికారులను కోరారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ అదనపు ఎస్పీ చంద్రయ్య వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సిరిసిల్ల వేములవాడ ఆర్డీఓ లు రమేష్ రాజేశ్వర్ ఎస్సీ సంక్షేమ అధికారిణి విజయలక్ష్మీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు ఎస్సీ కార్పోరేషన్ ఈడీ స్వప్న ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్ధన్ సభ్యులు సుధాకర్ సిరిగిరి రాంచందర్ తిరుపతి బాలయ్య బాలరాజు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికుల సమస్యలపై సౌత్ సెట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ భరోసా యాత్ర




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రైల్వే కార్మికుల భరోసా యాత్రలో భాగంగా సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ హైదరాబాద్ డివిజనల్ కార్యదర్శి కే.వి.ఆర్ ప్రసాద్ అసిస్టెంట్ డివిజనల్ సెక్రెటరీ స్వామి నాయక్ కామారెడ్డి రైల్వే స్టేషన్ లో అన్నీ డిపార్ట్మెంట్ల కార్మికులతో వారి సమస్యలపై చర్చించడం జరిగింది. ఇందులో భాగంగా కార్మికులు కొత్త పెన్షన్ స్కీమ్ నుండి యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ లోకి తీసుకువచ్చి కార్మికులందరికి గ్యారెంటీ పెన్షన్ వచ్చే విధంగా చేసినందుకు కార్మికులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రైల్వేస్టేషన్ మానేజర్ వి. సత్యం స్టేషన్ మాస్టర్ ఎన్. విశ్వనాధం కమర్షియల్ సూపెర్వాజర్ రాజు అలాగే సంఘ్ మేడ్చల్ బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు, నిజామాబాదు బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వేములవాడలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 30 మందికి జరిమానాలు




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వివరాలు వెల్లడించిన ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు

వేములవాడ పట్టణ పరి ధిలోని మద్యం తాగి వాహనాలు నడిపిన వాహనదారులకు జరిమానాలు విధించినట్లు వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన సుమారు 30 మందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, దీని ద్వారా ప్రాణ నష్టంతో పాటు మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబానికి తీరని దుఃఖాన్ని మిగిల్చితారని సూచించారు. ఈ సందర్భంగా పట్టుబడిన వాహనదారులు న్యాయస్థానంలో జరిమానాలు కట్టుకొని వారి యొక్క వాహనాలను తీసుకు వెళ్లాల్సిందిగా ట్రాఫిక్ ఎస్ఐ రాజు తెలిపారు.

# సింగిల్ విండో చైర్మన్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ సింగిల్ విండో చైర్మన్ కమలాకర్ రావు రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించిన బారాస సీనియర్ నాయకులు పడిగెల రాజేశ్వరరావు, గాంధారి మండల పార్టీ అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు, సదాశివనగర్ భారస సీనియర్ నాయకులు కళాలి సాయ గౌడ్, జిల్లా బిసి నాయకులు,జిల్లా గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్ పరామర్శించారు. ఇటీవల మోటార్ సైకిల్ పై వెళ్తుండగా చిన్న ప్రమాదం జరిగి చేతి విరగడంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరిన విషయం తెలుసుకొని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని నాయకులు ఆకాంక్షించారు.

# ప్రజల భద్రత, నేరాల నియంత్రణకే సీసీ కెమెరాల ఏర్పాటు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, నిందితులను గుర్తించ డానికి సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో పట్టణంలోని పలు ప్రధాన రోడ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...సిరిసిల్ల రోడ్ లోని అయ్యప్ప స్వామి గుడి కమాన్, వీక్లీ మార్కెట్, రామారెడ్డి %శ% రోడ్, పొట్టి శ్రీరాములు విగ్రహం, ధర్మశాల, రైల్వే స్టేషన్ %శ% రోడ్, ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్ స్టేషన్, అంబేద్కర్ విగ్రహం, నిజాంసాగర్ %శ% రోడ్ వరకు ప్రజల సహకారంతో, సిరిసిల్ల రోడ్ లో ఉన్న కొంత మంది ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలు, వర్తక, వాణిజ్య, వ్యాపార సముదాయాల వారి సహకారంతో, తిలక్ రోడ్, సుభాష్ రోడ్ లో ఉన్న కొందరి సహకారంతో సుమారు 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా పోలీస్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన సీఐ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు కానిస్టేబుళ్లు కమలాకర్ రెడ్డి, విశ్వనాథ్, అజార్, తిరుపతిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ, సీఐ, ఎస్సైలతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూలిన ప్రహరి గోడకు నిధులు కేటాయించాలి

ప్రభుత్వ సలహాదారుని కలిసిన విద్యార్థి సంఘా నాయకులు..



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరి గోడ ఇటీవల కాలంలో భారీ వర్షాల కారణంగా కూలడం జరిగిందన్నారు. ఈ విషయానికై ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ని విద్యార్థి సంఘ నాయకులు కలిసి విన్నవించడం జరిగింది. డిగ్రీ కళాశాల ఆస్తులను కాపాడుకోవడానికి జరిగిన ఉద్యమం గురించి చర్చించడం జరిగిందన్నారు. కబ్జాలకు గురైనప్పుడు విద్యార్థి సంఘాలు చేసిన పోరాటం వలనే ఈరోజు అటానమస్ హొదా రావడం జరిగిందని షబ్బీర్ అలీ ప్రస్తావించారు. కూలిన ప్రహరీ గోడకు నిధులు విడుదల చేసి నిర్మించాలని అన్నారు. గోడ నిర్మాణం చేయలేకపోతే అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతుందని అలాగే భూమిని కబ్జా చేసే ప్రయత్నం కూడా జరగవచ్చని తెలిపారు. కావున వెంటనే గోడ నిర్మాణానికి బడ్జెట్ కేటాయించి నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్, బి డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ ఆజాద్,బివియం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిశుభ్రత మరియు పోషకాహార దినోత్సవం





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

గ్రామ ఆరోగ్య పరిశుభ్రత మరియు పోషకాహార దినోత్సవం సందర్భంగా బోయిన్పల్లి మండలం స్థంబంపల్లి 1మరియు 2 వ అంగన్వాడీ సెంటర్ లో 0-5 సంవత్సరాలు పిల్లల బరువులు తీసి పోషణ స్థితి గురించి తల్లులకు తెలియజేయడం జరిగినది గర్భవతులకు బాలింతలకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చెప్పడం జరిగినది గ్రామంలో స్థానికంగా దొరికే ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించడమైనది ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్ వైజర్ నిర్మల ఆశ అంగన్వాడీ టీచర్లు గర్భవతులు బాలింతలు పిల్లలు తల్లులు పాల్గొన్నారు. వేములవాడ పట్టణ జాతర గ్రౌండ్ అంగన్వాడి సెంటర్ ఆరోగ్య పరిశుభ్రత మరియు పోషకాహార దినోత్సవం సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషణ మాసం సందర్భంగా పోషకాహారాలు గురించి విశ్లేషణ తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరస్వతి గర్భిణీ స్త్రీలు బాలింతలు ఆయా తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపు ఉన్నారు

- యువకులను పెద్ద సంఖ్యలో బీజేపీ సభ్యత్వం తీసుకునేలా చూడాలి
- ప్రతి మహిళను కలిసి బీజేపీ గురించి, కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించి సభ్యత్వం తీసుకునేలా చూడాలి
- మైనారిటీల బీజేపీ కి మద్దతు పలుకుతున్నారు
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో శుక్రవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బీజేపీ కి సంబంధించి అన్ని మోర్చాల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపు ఉన్నారనీ దళిత, గిరిజన, బీసీ తేడా లేకుండా అందరూ బీజేపీ సభ్యులుగా చేరడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాగంగా యువకులను పెద్ద సంఖ్యలో బీజేపీ సభ్యత్వం తీసుకునేలా చూడాలనీ పిలుపునిచ్చారు. ప్రతి మహిళను కలిసి బీజేపీ గురించి, కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించి సభ్యత్వం తీసుకునేలా చూడాలనీ అన్నారు. మైనారిటీల బీజేపీ కి మద్దతు పలుకుతున్నారనీ వారి దగ్గరకు వెళ్ళి బీజేపీ సభ్యత్వం తీసుకోమని అడగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ జైన్, శ్రీకాంత్ వివిధ మోర్చా ల అధ్యక్షులు వేణు, బాల్ రాజు, భాస్కర్, నాయకులు వెంకటి, రాజశేఖర్ రెడ్డి, ఆనంద రావు, గంగారెడ్డి, నరేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకటరమణకు సన్మానం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారుడు గండి మాసానిపేట్ లో స్కూల్ అసిస్టెంట్ ఆంగ్ల ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న వెంకటరమణ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నందుకు గాను కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ 26 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా విధులను నిర్వర్తిస్తూ మరోక వైపు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచిన వెంకటరమణ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకోవడం ఉపాధ్యాయ లోకానికే గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా శాలువా,మెమొంటో తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు డాక్టర్ పుట్ల అనీల్ కుమార్,జమీల్, సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్ లు పాల్గొనడం జరిగింది.

# ఇల్లు కూలిపోయిన వారికి అండగా నిలబడుతున్న మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాకూర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డిపేట్ గ్రామంలో భారీ వర్షానికి ఇల్లు కూలిపోవడం వల్ల ఇబ్బంది పడుతున్న వారిని అండగా మేముంటాం ఎమ్మెల్యే ఉంటారు అని వారికి ధైర్యం చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాకూర్ గ్రామంలో ఎక్కడెక్కడ ప్రాబ్లం అక్కడ తిరిగి చూసుకున్నారు.

# లక్ష్మణ్ రావు ఠాకూర్ నేతృత్వంలో నాగిరెడ్డిపేట మండలం ఇంటింటి సర్వే



నీలగిరి వార్త ఎల్లారెడ్డి :-

కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డిపేట్ గ్రామంలో ఇంటింటికి సర్వే చేయడం జరిగింది రుణమాఫీ కానీ వారికి పేపర్స్ తీసుకొని అప్లై చేయించడం జరిగింది .అగ్రికల్చర్ డిపార్ట్మెంట్%ూశీ% అరవింద ప్రసాద్ , ఏఈవో శ్యాం ప్రసాద్ , ఏ ఈ ఓ దివ్య, ఏఈఓ ప్రసాద్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మరియు కాంగ్రెస్ పార్టీ విలేజ్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మను ఠాకూర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుందని ఏ రైతు నిరాశ చెందకూడదని అదే మన నాయకుడు మదన్మోహన్ లక్ష్యమని తెలియజేయడం జరిగింది.

# వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన టి పి సి సి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

నీలగిరి వార్త హైదరాబాద్:



హైదరాబాదులో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ప్రస్తుత టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆనాడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 1892లో బ్రిటిష్ పాలకులు ఎక్కడ సభలు సమావేశాలు జరగవద్దని పిలుపు నిచ్చిన నేపథ్యంలో .జాతీయ స్ఫూర్తిని రగిలించడానికి వినాయక చవితిని వేడుకగా అవకాశంగా తీసుకొని ఉత్సవాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. అదే పరంపర ఇప్పుడు కొనసాగుతుందని ఉప్పల శ్రీనివాస గుప్తా తెలియజేయడం జరిగింది.

# ఘనంగా విశ్వహిందూ పరిషత్ ఆత్మీయ సమ్మేళనం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

విశ్వ హిందూ పరిషత్ ఆవిర్భావించి 60 వసంతాలు ఆయన సందర్భంగా వేములవాడ పట్టణంలోని గాయత్రి మాత ఆలయంలో వివిధ కుల సంఘాలు ధార్మిక సంస్థలు ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించము జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీమతి రుద్రోజు స్వరూప మాట్లాడుతూ విశ్వంలో ఉన్నటువంటి హిందువుల సంఘటితం కోసం మత మార్పిడులు గోవధ,లవ్ జిహాద్ నిర్మూలించడం గురించి మాట్లాడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కర సేవకులు ఘర్ష కుర్తి వెంకటేశ్వర్లు విశ్వ హిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు నాగుల రాము కొక్కో గోపాలకృష్ణ చందనం రాజేష్ సనుగుల భాస్కర్ నవీన్ ఉడుతల బాలు మామిళ్ల మల్లయ్య పాల్గొన్నారు.

# మహేష్ కుమార్‌కు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు

నీలగిరి వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి:-



కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కైలా శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా మహేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా మహేష్ గాడు కు పిసిసి ప్రెసిడెంట్ గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.